Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక



కావలెను

ప్రజాతీర్పు The people's Verdict తెలుగు జాతీయ దినపత్రిక

The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహావంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యూలేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను • బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు ఆర్‌సి ఇన్‌చార్జిలు • మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622



సంపుటి : 26 | సంచిక : 238 | హైదరాబాద్ | ఆదివారం 12 జూలై 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR




## కన్నెపల్లి నుంచే రోజూ 2 టీఎంసీలు ఎత్తిపోయొచ్చు

ఏపీలో పట్టిసీమ వద్ద నీటిని వాడుకుంటుంటే తెలంగాణలో ఎందుకు వాడరు?

సీఎం తెచ్చిన కరవు: కేటీఆర్

హైదరాబాద్: మేడిగడ్డతో సంబంధం లేకుండా కన్నెపల్లి పంపుహౌస్ నుంచి రోజూ రెండు టీఎంసీల నీటిని ఎత్తిపోయవచ్చని భారాస రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఆ నీటితో గోదావరి బేసిన్‌లోని ఎస్సారెస్పీ, లోయర్, మిడ్ మానేరు, మల్లన్నసాగర్, బస్వాపూర్ జలాశయాలను నింపి సాగునీటి

- మిగతా 2వ పేజీలో



నా ఇష్టం వచ్చినట్లు చేస్తా.. చూస్తే చూడండి.. లేదంటే కళ్లు మూసుకోండి అన్నట్లుంది సీఎం రేవంత్ వ్యవహారం. తాను ఏం చేసినా ప్రతిపక్షాలు విమర్శించ వద్దంటున్నారు ఆయన. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలు మమ్మల్ని కొన్నేళ్లు ప్రశాంతంగా పనిచేసుకోనివ్వాలి, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవద్దు అని కోరడం రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది. అంటే నేను చేసింది సరైందే మీకే అర్థం కావడం లేదు అంటున్నారా? లేదా ప్రజలు మాకు అధికారం ఇచ్చారు కాబట్టి మేం ఏం చేసినా చెల్లుతుందని అనుకుంటున్నారా అన్నది చర్చనీయాంగా మారింది.

# అంతా నా ఇష్టం

## ఏం చేసినా చూస్తూ ఉండండి..

ప్రశ్నిస్తే అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని ఆరోపణ

గతంలో ప్రశ్నించే గొంతుగా తనను తాను అభివర్ణన

ప్రశ్నించడమే విపక్షాల ప్రాథమిక విధి.. ఇప్పుడు ఆ తీరు నచ్చని సీఎం

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలో లేనప్పుడు ఆయన ప్రశ్నించే గొంతు అని ఆయన అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు చెప్పుకున్నాయి. అదే స్థాయిలో ఆయన అప్పటి అధికార పార్టీపై విరుచుకుపడ్డారు. వాస్తవానికి ప్రశ్నించడమే ప్రతిపక్షాల పని. అధికార పక్షం తప్పులను ఎండగట్టడం, ప్రజల తరపున నిలదీయడం చేయాల్సిందే. లేకుంటే ఆయా పార్టీలు ఉనికి కోల్పోతాయి. ప్రజా సమస్యలపై ఎంత గట్టిగా పోరాడితే అంతగా జనంలో ఉంటాయి. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం తాము ఏ ప్రాజెక్టు చేపట్టినా దాన్ని విపక్షాలు అడ్డుకుంటున్నాయి అని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది. పాలకపక్షం చేసే ఏ నిర్ణయాన్నయినా ప్రతిపక్షం వ్యతిరేకిస్తే.. దాన్ని రాష్ట్ర ప్రగతిని అడ్డుకునే చర్యగా మార్చేయడం ఒక సులువైన రాజకీయ ఆయుధంగా మారింది. దీనివల్ల నిరుద్యోగ సమస్య, రుణమాఫీ లోపాలు లేదా ఇతర వైఫల్యాలపై ప్రజలు, ప్రతిపక్షాలు చేసే న్యాయమైన పోరాటాల తీవ్రతను కూడా తగ్గించేలా ప్రభుత్వం అభివృద్ధి నిరోధకులు అనే లేబుల్ వేసే ప్రమాదం ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి.

### మూసీ.. ఫోర్త్ సిటీ కేంద్రంగా..

రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు, ఫోర్త్ సిటీ భూసేకరణను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. గత ప్రభుత్వం చేయలేని పనిని తాము చేస్తున్నామని చెప్పుకుంటోంది. అయితే, మూసీ ప్రక్షాళన పేరిట పేదల ఇళ్లను కూల్చడాన్ని బీఆర్‌ఎస్, బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుండగా.. ప్రజలకు అందమైన నగరాన్ని ఇస్తుంటే విపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయి అని కాంగ్రెస్ కౌంటర్ ఇస్తోంది. ఇరుపక్షాల మధ్య జరుగుతున్న ఈ ప్రచార యుద్ధంలో.. సామాన్య ప్రజల క్షేత్రస్థాయి సమస్యలు పక్కకుపోయి, కేవలం క్రెడిట్ పాలిటిక్స్, ఇమేజ్ డ్యామేజ్

- మిగతా 2వ పేజీలో



## భారత్–న్యూజిల్యాండ్ మైత్రి బలోపేతం

ఇరుదేశాల మధ్య 10 కీలక ఒప్పందాలు

రక్షణ, సముద్ర జలాల భద్రత అంశంలో పరస్పర సహకారానికి ఒప్పందం

-2లో

డెయిరీ, ఫుడ్ టెక్నాలజీల్లో సరికొత్త భాగస్వామ్యం

2030 నాటికి రూ.35 వేల కోట్ల వాణిజ్యమే లక్ష్యం

న్యూజిల్యాండ్ 'కియా ఓరా మోదీ'

ఎన్‌ఆర్‌ఐ సభలో భారత ప్రధాని మోదీ



## నన్ను చంపితే ఇరాన్ భూస్థాపితం

ప్రపంచం నలుమూలల నుంచీ వేలాది మిస్సైల్స్ ముంచెత్తుతాయి.. ట్రంప్ హెచ్చరిక

దుబాయ్/వాషింగ్టన్: ఇరాన్ భూతలంపై అమెరికా.. అమెరికా మిత్రదేశాలపై ఇరాన్ బాంబులేస్తూ పశ్చిమాసియాలో రణజ్వాలల్ని కొనసాగిస్తుండగా శనివారం మాత్రం పరస్పర హెచ్చరికల పర్వానికి తెరలేపారు. తండ్రి మరణానికి కారణమైన ట్రంప్‌ను అంతమొందిస్తామని ఇరాన్ నూతన సుప్రీంనేత మొజ్తాబా ఖమేనీ ప్రతిజ్ఞచేసిన కొన్ని గంటలకే ట్రంప్ సైతం దీటైన హెచ్చరిక చేశారు. తనను చంపితే ప్రపంచపటంలో ఇరాన్ లేకుండా చేస్తామని, దారుణ వినాశనం

- మిగతా 2వ పేజీలో

# వచ్చేవి జమిలీ ఎన్నికలే..



ముహూర్తం ఖరారు చేసిన కేంద్రం.. ఇదే మాట చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి

పెరగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు.. మారనున్న దేశ రాజకీయ ముఖచిత్రం

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

వచ్చే ఎన్నికల నాటికి దేశ, రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం కచ్చితంగా మారనుంది. ఇందుకు కీలకమైన ఒకే దేశం – ఒకే ఎన్నిక విధానాన్ని చట్టంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. రాబోయే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలీ ఎన్నికల బిల్లును ఉభయ సభల్లో ప్రవేశపెట్టి, చట్టబద్ధత కల్పించడానికి శరవేగంగా అడుగులు వేస్తోంది. ఈ చారిత్రాత్మక బిల్లుపై అధ్యయనం చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ నేరుగానే ఈ విషయం చెబుతున్నారు. సాధారణ ఎన్నికలు జమిలీ పద్ధతిలోనే జరగబోతున్నాయనే అంశం ఒక్కసారిగా హాట్ టాపిక్‌గా మారింది. అలాగే, పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను కూడా పెంచనున్నారు. ఈ విషయాన్ని ఖమ్మం సభలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా చెప్పారు. రాష్ట్రంలో మొత్తం 185 అసెంబ్లీ సీట్లు ఉంటాయని, ఈసారి జమిలీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు.

### కసరత్తు పూర్తి..

జమిలీ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన రాజ్యాంగ సవరణలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అన్ని లీగల్ కసరత్తులను పూర్తి

- మిగతా 2వ పేజీలో



## పారే నీటిని ఎత్తిపోయగలిగితే.. బ్యారేజీలెందుకు?

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల గేట్లు మూసి నీటిని నిల్వ చేస్తే ఎత్తిపోతలు సాధ్యం

అలా నిల్వ చేస్తే బ్యారేజీలు తెగిపోయే ముప్పు ఉందని ఎన్‌డీఎస్‌ఏ తేల్చింది

అయినా నీటిని ఎత్తిపోయట్లేదంటూ కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రాద్ధాంతం

బ్యారేజీలు కొట్టుకుపోయేలా చేయాలనే కుయత్నం.. గుంపులో ఈటల చేరారు

బ్యారేజీల పునరుద్ధరణ పనులు పూర్తయ్యాకే ఎత్తిపోతలు: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జూలై 11: ప్రాణహితలో నీరు పారుతున్నా ఎత్తిపోయడం లేదంటూ రాద్ధాంతం చేస్తున్నారని.. పారే నీటిని ఎత్తిపోయగలిగితే బ్యారేజీలు ఎందుకు కట్టారని సీఎం రేవంత్‌రెడ్డి నిలదీశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లు మూసి, నీళ్లు నిల్వ చేస్తే తప్ప నీటిని ఎత్తిపోయలేమని.. అలా నీళ్లు నిల్వ చేస్తే బ్యారేజీలు తెగిపోయే ముప్పు ఉందని జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ) తేల్చి చెప్పిందని గుర్తు చేశారు. కేసీఆర్, కేటీఆర్,

- మిగతా 2వ పేజీలో

## గగనానికేగిన మన గాయనీమణి.. జానకమ్మ ఇకలేరు

మైసూర్ ఆసుపత్రిలో గుండెపోటుతో హఠాన్మరణం

సినీ, రాజకీయ రంగాల ప్రముఖుల తీవ్ర సంతాపం

-2లో

17 భాషల్లో 50 వేల పాటలు

4 సార్లు జాతీయ సినీ అవార్డులు



ఎస్ జానకి (1938–2026)



## ఫు క్వాక్ దీవుల వద్ద పడవ బోల్తా

### 15 మంది మృతి.. వియత్నాంలో విషాదం

ప్రమాద సమయంలో పడవలో 36 మంది

మృతుల్లో ఏపీకి చెందిన వారు ముగ్గురు, 10 మంది తమిళనాడు, ఇద్దరు కేరళంకు చెందినవారు

తెలంగాణవాసులు 40 మంది సురక్షితం

హనోయి, జూలై 11: వియత్నాంలో విషాదకర ఘటన సంభవించింది. ఆ దేశానికి విహారయాత్రకు వెళ్లిన 15 మంది భారతీయుల ప్రాణాలను పడ వ ప్రమాదం కబళించింది. మృతుల్లో 15 మంది తమిళనాడుకు చెందిన వారు కాగా, మరో ముగ్గురు ఆంధ్రప్రదేశ్, ఇద్దరు కేరళంకు చెందిన వారు. మృతుల్లో 3 మంది పురుషులు కాగా, ఇద్దరు మహిళలు. ఫు క్వాక్ దీవుల సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. భారత్ నుంచి తాజాగా 250 మంది భారతీయులు వియత్నాం పర్యటనకు వెళ్లారు. వీరంతా మొబైల్ డిస్ట్రిబ్యూటర్స్. వీరిని 'లావా' మొబైల్ కంపెనీ వారిని వియత్నాం పర్యటనకు తీసుకెళ్లింది. వీరిలో ఏపీ నుంచి 35 మంది కాగా,

- మిగతా 2వ పేజీలో

# అంతా నా ఇష్టం

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయాలే రాజ్యమేలుతున్నాయి. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ తన ఉనికిని చాటుకోవడానికి దొరికిన ప్రతి అవకాశాన్ని వాడుకుంటోంది. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకతను పెంచేందుకు మూసీ, ఫ్యూచర్ సిటీ బాధితుల పక్షాన నిలుస్తోంది. ఒకవేళ కాంగ్రెస్ సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల కల్పనలో దూసుకుపోతే.. రాబోయే ఎన్నికల నాటికి తమకు స్పేస్ దొరకదనే భయం గులాబీ దళంలో ఉంది. ఇక బీజేపీ కూడా కాంగ్రెస్ హయాంలో సాగుతున్న భూసేకరణ, హైడ్రా మార్క్ కూల్చివేతలపై గళమెత్తుతూ.. తాము మాత్రమే ప్రత్యామ్నాయ శక్తినంటూ ఒక్క ఛాన్స్ నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది. అయితే, రేవంత్ రెడ్డి తన ప్రత్యర్థులను డిఫెన్స్‌లో పడేయడంలో సఫలీకృతులవుతున్నారనే చెప్పాలి. నిరుద్యోగుల నిరసనలు, గ్యారంటీల అమలుపై విపక్షాలు గట్టిగా నిలదీస్తున్న ప్రతిసారీ.. రేవంత్ రెడ్డి హైడ్రా, మూసీ, ఫ్యూచర్ సిటీ వంటి భారీ ప్రాజెక్టుల ఎజెండాను తెరపైకి తెస్తున్నారు. తద్వారా పాత సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించడమే కాకుండా, తాము భవిష్యత్తు తెలంగాణ నిర్మాణం కోసం కష్టపడుతుంటే.. కేసీఆర్, కిషన్ రెడ్డిలు దాన్ని అడ్డుకుంటున్నారనే మైండ్ గేమ్ ఆడుతున్నారు. ఒక ప్రభుత్వం ప్రశాంతంగా ఐదేళ్లు పనిచేసుకోవాలని కోరుకోవడంలో తప్పులేదు. కానీ, ఆ నెపంతో ప్రతిపక్షాల విమర్శలను, ప్రజల ఆవేదనలను పూర్తిగా పక్కనబెట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుంది.

# వచ్చేవి జమిలీ ఎన్నికలే..

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. దేశవ్యాప్తంగా లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల వేల కోట్ల ప్రజాధనం ఆదా అవ్వడమే కాకుండా, నిరంతరం అమల్లో ఉండే ఎన్నికల కోడ్ వల్ల అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా ఉంటుందని జేపీసీ చైర్మన్ స్పష్టం చేశారు. ఈ చట్టానికి పార్లమెంట్‌లో ఆమోదం లభించడానికి అవసరమైన సంఖ్యాబలం , వివిధ పక్షాల మద్దతు ఇప్పటికే కూటమికి సమకూరాయని ఎన్డీఏ వర్గాలు చెబుతున్నాయి. అలాగే, ఈసారి జరగబోయే జమిలీ ఎన్నికలు పాత నియోజకవర్గాలతో కాకుండా, పూర్తిగా పెరిగిన లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలతో జరగబోతుండటం ఈ మెగా ప్రాజెక్టులోనే అత్యంత కీలకమైన అంశం. దేశవ్యాప్తంగా చేపట్టబోయే నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను కూడా ఈ జమిలీ బిల్లుతోనే అనుసంధానం చేయబోతున్నారు. ఈ విభజన కసరత్తు ద్వారా ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాల సంఖ్య ఏకంగా 50 శాతం పెరగనుండటంతో, వచ్చే ఎన్నికల సమరంలో దేశవ్యాప్తంగా మునుపెన్నడూ లేనంత మంది అభ్యర్థులు ఒకేసారి జమిలీ బరిలో నిలవబోతున్నారు. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లోనే ఈ సవరణ బిల్లులు ఆమోదం పొందనున్నాయి.

# ఫు క్వాక్ దీవుల వద్ద పడవ బోల్తా

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ నుంచి 40 మంది ఉన్నారు. మొత్తం పర్యాటకుల్లో 32 మంది శనివారం ఉదయం 'హోన్ మే రుట్' దీవి నుంచి టూరిస్ట్ పడవలో నలుగురు సిబ్బందితో కలిసి 'గల్ఫ్ ఆఫ్ థాయ్‌ల్యాండ్' జలాల్లో అన్‌థోయ్ పోర్టుకు బయల్దేరారు. పడవ మధ్యాహ్నం 'ఫు క్వాక్' దీవికి చేరుకోబోతుండగా, బలమైన అలలు పడవను తాకాయి. దీంతో కుదుపులకు లోనై పడవ బోల్తాపడింది. ప్రమాదంలో పర్యాటకులంతా గల్లంతయ్యారు. 15 మంది నీట మునిగి మృతిచెందారు. మృతుల్లో తమిళనాడుకు చెందిన వారు 10 మంది ఉన్నారు. అలాగే, ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాకు చెందిన మొబైల్ డిస్ట్రిబ్యూటర్ శ్రీధర్, మచిలీపట్నానికి చెందిన జయశ్రీ, మరో ముగ్గురూ ఏపీకి చెందిన వారున్నారు. ఆన్ థోయ్ బోర్డర్ గార్డ్ స్టేషన్, నౌకాదళం, కోస్ట్ గార్డ్ రీజియన్ రెస్క్యూ సిబ్బంది 21 మందిని సురక్షితంగా కాపాడగలిగారు. ప్రాణాలతో బయటపడిన వారిలో 17 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ఉన్నారు. ప్రాణాలు దక్కించుకున్న వారిలో కడపకు చెందిన నయీం అనే మొబైల్ డిస్ట్రిబ్యూటర్ ఉన్నాడు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిసింది. పర్యాటకుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించేందుకు హనోయిలోని భారత రాయబార కార్యాలయం (ఎంబసీ) కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసింది.

# నన్ను చంపితే ఇరాన్ భూస్థాపితం

(మొదటి పేజీ తరువాయి)

సృష్టించేలా 1,000 క్షిపణులు దాడికి సిద్ధంగా ఉన్నాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌ను హెచ్చరించారు. ఈ మేరకు శనివారం ఆయన తన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో ఒక పోస్ట్‌పెట్టారు. "ఇరాన్ ప్రభుత్వం గనక నన్ను చంపితే మరుక్షణమే ఇరాన్‌ను భూస్థాపితం చేసేందుకు 1,000 క్షిపణులు లోడ్ చేసి సిద్ధంగా ఉన్నాయి. అవి వినాశనం సృష్టించాక మిగతా భూమిని మరుభూమిగా మార్చేందుకు వేలాదిగా మిస్సైళ్లు వరసబెట్టి విరుచుకుపడతాయి. ఒకవేళ నన్ను చంపితే ఇరాన్‌పై ఎంతటి స్థాయిలో దాడిచేయాలో మా సైన్యానికి సమగ్రస్థాయిలో ఆదేశాలు ఇప్పటికే ఇచ్చేశా. ఇరాన్‌లో అంగుళం స్థలం కూడా వదలకుండా ఏడాది పొడవునా దాడులు చేయాలని గతంలోనే తగు ఆజ్ఞలు జారీచేశా"అని ట్రంప్ హెచ్చరించారు. అంతకుముందు శుక్రవారం దివంగత ఖమేనీ అంత్యక్రియల సందర్భంగా ఇరాన్ అధికార వార్తఛానల్‌లో మొజ్తాబా ఖమేనీ సందేశాన్ని ప్రసారంచేశారు. "ట్రంప్‌ను చంపాలనేది మా దేశ సంకల్పం. ఈ సంకల్పాన్ని సాధించి తీరతాం. అమరత్వం పొందిన మా నేత రక్తాన్ని చిందేలా చేసినందుకు ప్రతీకారం తీర్చుకుంటాం. ఘోరాలకు పాల్పడిన వాళ్లను వదలిపెట్టం. రెండు యుద్ధాల్లో మా వాళ్లు అమరులయ్యేలా చేసిన వారిపై ప్రతీకారం తీర్చుకుంటాం. నేరాలు చేసిన హంతకుల అంతుచూస్తాం"అని మొజ్తాబా అన్నారు. హోర్ముజ్‌ను తమ గుప్పిట పట్టామని ఇరాన్ చేసిన ప్రకటనను అమెరికా సీనియర్ ఉన్నతాధికారి తప్పుబట్టారు. ఇరాన్ తక్షణం హోర్ముజ్‌ను తెరచి ఉంచామని ప్రకటన చేయాలని హెచ్చరించారు. హోర్ముజ్ గుండా వెళ్లే నౌకలకు ఎలాంటి హానీ తలపెట్టొద్దని డిమాండ్‌చేశారు. గత రెండ్రోజుల్లో అమెరికా దాడుల్లో ఇరాన్‌లో 17 మంది చనిపోయారు. 115 మంది గాయపడ్డారని ఇరాన్ ఆరోగ్యశాఖ అధికార ప్రతినిధి హుస్సేన్ కెర్మాన్‌పూర్ తెలిపారు.

# రోజూ 2 టీఎంసీలు ఎత్తిపోయొచ్చు

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్బందులను తీర్చవచ్చన్నారు. ఈ విషయాన్ని రిటైర్డ్ ఇంజినీర్ల అసోసియేషన్ కూడా స్పష్టం చేసిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్నది కాలం తెచ్చిన కరవు కాదని, భారాసపై కక్షతో రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ... ప్రజలపై రుద్దుతున్న కరవని మండిపడ్డారు. శనివారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ ముఖ్యనేతలతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "కన్నెపల్లి పంపుహౌస్ వద్ద 96.79 మీటర్లలో నీటి ప్రవాహం ఉంది. ఇక్కడి నుంచి రోజూ 9 టీఎంసీల నీరు వృథాగా పోతోంది. ఈ ఏడాది అక్టోబరు వరకు ఇక్కడి నుంచి ఈ నీటిని ఎత్తిపోసుకోవచ్చు. ఈ ప్రాంతం నుంచే ప్రవహిస్తున్న గోదావరి నీటిని ఆంధ్రప్రదేశ్‌లోని పట్టిసీమ వద్ద అక్కడి ప్రభుత్వం ఎత్తిపోసుకుంటోంది. మరి తెలంగాణ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు? తన గురువుకు దక్షిణ కింద కన్నెపల్లి వద్ద నీటిని వాడుకోవడం లేదా? భారాసపై కోపముంటే మాపై కేసులు పెట్టండి.. తిట్టండి. లక్షల మంది రైతుల నోట్లో మాత్రం మట్టి కొట్టొద్దు. 2022 జులైలో భయంకరమైన వరద వస్తే కూడా తట్టుకొని మేడిగడ్డ... మేటిగడ్డగా నిలిచింది. భద్రాచలానికి రాష్ట్రంలో ప్రవహిస్తున్న నీటితో ముంపు లేదు. ఏపీలో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు ఎత్తు పెంచడంతోనే ముంపు ఏర్పడుతుంది. కాళేశ్వరం గురించి రేవంత్‌రెడ్డికి తలా తోక తెలియదు. కన్నెపల్లి వద్ద నీళ్లను ఎత్తిపోసుకోవడానికి అవకాశం ఉన్నా రాజకీయ ద్వేషంతో కళ్లు మూసుకున్నారు. నీళ్ల కోసం రైతులు ప్రభుత్వాన్ని నిలదీస్తుండటంతో రేవంత్‌రెడ్డికి అసహనం కలుగుతోంది. ఎప్పుడూ స్థిరాస్తి వ్యాపారం.. ఎనుముల అన్నదమ్ముల గురించే కాకుండా రాష్ట్ర ప్రజల గురించి కూడా ఆలోచించాలి. రేవంత్‌రెడ్డిలో అపరిచితుడు దాగి ఉన్నాడు. కాంగ్రెస్ పార్టీ ఖాతాలో రూ.3 వేల కోట్లున్నాయి ఒకవేళ ఇప్పుడు ఎన్నికలు జరిగితే భారాసకు 78 సీట్లు వస్తాయని రేవంత్‌రెడ్డి చేయించుకున్న అంతర్గత సర్వేలో తేలింది. దమ్ముంటే ఆ సర్వే అబద్ధమని భద్రాద్రి రాముడి సాక్షిగా సీఎం ప్రమాణం చేయాలి. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు రావాలి. లేకపోతే మొత్తం శాసనసభను రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు వెళితే ఏ పార్టీని ప్రజలు ఆదరిస్తారో తెలుస్తుంది.

# మన గాయనీమణి.. జానకమ్మ ఇకలేరు

## మైసూర్ ఆసుపత్రిలో గుండెపోటుతో హఠాన్మరణం

సుదీర్ఘ సినీ ప్రస్థానాన్ని చాలించి దక్షిణాది స్వరకోకిల ఎస్ జానకి (88) కన్నుమూశారు. శనివారం సాయంత్రం ఆమె గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. తన గాన మధు ర్యంతో భారతీయ సంగీత చరిత్రను ఎస్ జానకి ఓలలాడించారు. తెలుగు పాట ఓ చక్కని స్వరాన్ని కోల్పోయింది. జానకమ్మ మృతితో సంగీత ప్రపంచం మూగబోయింది. దక్షిణాది సినీ పరిశ్రమలు, సంగీత విద్వాంసులు, అభిమానులు ఆమెకు నివాళులర్పిస్తున్నారు.

### సుస్వరాల సువ్వాలమ్మ

పసిపాప గొంతు నుంచి వృద్ధురాలి మూలుగే స్వరం వరకు.. శృంగార రసం నుంచి శోకగీతం వరకు ప్రతి భావాన్ని గళంలో పలికించిన అద్భుత స్వర సరస్వతి ఆమె. లాలిపాట నుంచి ప్రణయ గీతాల వరకు జానకమ్మ పాడిన అజరామర గీతాలు వేనవేలు. తెలుగునాట ప్రతి ఇంటి గుమ్మంలో ఆమె పాటలు వినిస్తూనే ఉంటాయి. భాషతో సంబంధం లేకుండా, భావమే ప్రాణంగా సాగిన ఎస్ జానకి సుదీర్ఘ గాన ప్రస్థానం ముగిసింది.

### రేడియోలో వారి పాటలు వింటూ..

స్వీయ శిక్షణ, ప్రేరణతోనే ఆమె పాడటం నేర్చుకున్నారు. సినిమా పాటల అనుకరణ కూడా అంతే. చిన్న వయసులోనే రేడియోలో వచ్చే లతా మంగేష్కర్, పీ లీల, జిక్కి, పీ సుశీల వంటి దిగ్గజ గాయనుల పాటలను విని, వాటిని అనుకరిస్తూ సొంతంగా పాడటం సాధన చేసేవారు.

'పాడనా తెనుగు పాట.. పరవశనై మీ ఎదుట..', 'పగలే వెన్నెలా..', 'చిన్నారి పొన్నారి కిట్టయ్య..', 'సువ్వి సువ్వి సువ్వాలమ్మ..' అంటూ తెలుగువారి ప్రతి భావానికి, ప్రతి పండుగకు తన గళాన్ని అద్దిన స్వరకోకిల ఎస్ జానకి.

'నీ లీలా పాడెద దేవా..', 'సిరిమల్లె చెట్టు కింద..', 'గోరువంక వాలింది..', 'మౌనమే నీ భాష ఓ మూగ మనసా..' అంటూ తెలుగువారి గుండె గూటిలో దశాబ్దాలుగా మధురామృతాన్ని కురిపించిన అమరగాత్రం జానకమ్మ సొంతం. 'జగమే మారినది.. గిరిజా కల్యాణం..', 'కిలకిల కిలలు శ్రుతిలయలుగా..', 'ఎన్నియల్లో ఎన్నియల్లో చందమామ..' వంటి లెక్కలేనన్ని క్లాసిక్ గీతాలతో తెలుగు జన జీవన స్రవంతిలో భాగమైన లెజెండరీ సింగర్ జానకి. దిగ్గజ గాయని ఎస్ జానకి (88) శనివారం భౌతిక కాయాన్ని విడిచారు. వయోభారంతో కూడిన అనారోగ్య సమస్యల వల్ల మైసూరు లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె తుదిశ్వాస విడిచారు. ఈ విషయా న్ని ఆమె మనవరాలు అప్సర విద్యుల ఇన్‌స్టా వేదికగా ప్రకటించారు. భౌతికంగా ఆమె మనకు దూరమైనా, ఆమె పాడిన వేలాది అజరామర గీతాల రూపంలో జానకమ్మ ప్రతి సంగీత ప్రియుడి గుండె చప్పుడులో జీవించే ఉంటారు.

### పల్లపట్ల నుంచి పాటల ప్రపంచానికి..

ఎస్ జానకి 1938 ఏప్రిల్ 23న ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా రేపల్లె మండలం పల్లపట్లలో జన్మించారు. చిన్నప్పటి నుంచే సంగీతంపై ఆసక్తి పెంచుకుని, అనంతరం చెన్నైకి వెళ్లి సినీ గాయనిగా తన ప్రస్థానాన్ని ప్రారంభిం చారు. 1957లో సినీ గానరంగంలో అడుగుపెట్టిన ఆమె, దాదాపు ఆరు దశాబ్దాలకు పైగా కొనసాగిన అసా ధారణ సంగీత ప్రయాణంలో వేలాది పాటలు ఆలపించారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీతో పాటు అనేక భారతీయ, విదేశీ భాషల్లో కూడా పాటలు పాడి విశేష గుర్తింపు పొందారు.

### సంగీత శిక్షణ లేని గానగంధర్వ..

భారతీయ చలనచిత్ర చరిత్రలో ఎవరికీ సాధ్యంకాని రీతిలో శ్రోతలను మంత్రముగ్ధులను చేసిన గానగంధర్వ ఎస్ జానకి. ఎలాంటి అధికారిక శాస్త్రీయ సంగీత శిక్షణ లేకుండానే, కేవలం దైవదత్తమైన ప్రతిభతో సినీ సంగీతాన్ని తన అమృత గాత్రంతో ఆరు దశాబ్దాల పాటు ఓలలా డించిన 'దక్షిణ భారత కోకిల' ఎస్ జానకి. ఎలాంటి అధికారిక శిక్షణ లేకపోయినా, శబ్ద ఉచ్చారణలోనూ, భావ ప్రకటనలోనూ ఆమె చూపిన ప్రతిభ అనన్యసామాన్యం. భారతీయ సినీ సంగీతంలో అత్యంత భావవ్యక్తీకరణ కలిగిన గాయనీమణులలో ఎస్ జానకి ఒకరు. ఒకే గాత్రంతో ప్రేమ, విర హం, భక్తి, జోలపాట, జానపదం, హాస్యం వంటి విభిన్న భావాలను సమానంగా పలికించ గలిగిన అరుదైన కళాకారిణి. 17 భాషల్లో 48 వేలకు పైగా పాటలతో కోట్లాది మంది హృదయాల్లో నిలిచారు జానకమ్మ.

### కుటుంబ నేపథ్యం..

జానకి తల్లిదండ్రులు సిస్టా శ్రీరామమూర్తి, సత్యవతి దంపతులు. తండ్రి వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు, ఆయుర్వేద వైద్యుడు. జానకికి 1959లో వీ రామప్రసాద్‌తో వివాహం జరిగింది. జానకి సంగీత ప్రయాణానికి రామప్రసాద్ ఎంతో అండగా నిలిచారు. ఆమె రికార్డింగ్‌ల సమయంలో ఆయన తోడుగా ఉండేవారు. జానకి తన విజయాల్లో భర్త ప్రోత్సాహం ఎంతో ఉందని పలు సందర్భాల్లో పేర్కొన్నారు. రామప్రసాద్ 1997లో గుండెపోటుతో మరణించారు. ఆయన మరణం తర్వాత జానకి తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఆయనకు నివాళిగా ఆమె రంగుల బోర్డర్లు లేదా జరీ అంచులు లేని సాదా చీరలనే ధరించడం ప్రారంభించారు. ఎస్ జానకి ఏకైక కొడుకు పేరు మురళీకృష్ణ. ఆయన ఇదే ఏడాది జనవరి 22న గుండెపోటుతో మరణించారు. మురళీకృష్ణ ఒక గిటారిస్ట్. కే విశ్వనాథ్ దర్శకత్వంలో వచ్చిన తెలుగు సినిమా 'శ్రుతిలయలు'లో ఒక చిన్న పాత్రలో నటించారు. మరణించడానికి ముందు కొన్నేళ్లుగా ఆయన తన తల్లితోనే కలిసి మైసూర్‌లో నివసించారు. కొడుకు మరణించిన ఐదు నెలల తర్వాత, వృద్ధాప్య సమస్యల కారణంగా జానకి పరపదించారు.

### తెలుగు చిత్రసీమలో స్వర్ణయుగం

తెలుగు చిత్రసీమలో ఆమె స్వరం ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వంటి మహా గాయకులతో కలిసి ఎన్నో చిరస్మరణీయ యుగళగీతాలకు ప్రాణం పోసింది. అలాగే కేవీ మహదేవన్, చక్రవర్తి, ఇళయరాజా, ఎంఎం కీరవాణి వంటి ప్రముఖ సంగీత దర్శకుల స్వరాల్లో ఆమె పాడిన పాటలు చిరస్థాయిగా నిలిచాయి. ప్రత్యేకించి ఇళయరాజాతో ఆమె కలయిక దక్షిణ భారత సినీ సంగీతంలో ఒక స్వర్ణయుగంగా పరిగణించబడుతుంది. ఆమె స్వరంలోని మాధుర్యం, పదోచ్చారణలోని స్పష్టత, భావవ్యక్తీకరణలోని సహజత్వం తదుపరి తరాల గాయనులకు ఆదర్శంగా నిలిచాయి. ఆమె పాడిన పాటలెన్నో ఇప్పటికీ సంగీత ప్రియుల గుండెల్లో పదిలంగా ఉన్నాయి. ముఖ్యంగా 'తొలిసారి మిమ్మల్ని (శ్రీవారికి ప్రేమలేఖ), 'మంచు కురిసే వేళలో..', 'అరె ఏమైందీ..' (అభినందన), 'బంతి చామంతి..' (అభిలాష), 'సిరిమల్లె పువ్వా.. (పదహారేళ్ల వయసు), 'మౌనమేలనోయి..' (సాగర సంగమం), 'ప్రియతమా నా హృదయమా..' (ప్రేమ), 'అందాలలో..' (జగదేక వీరుడు అతిలోక సుందరి), 'ఈ దుర్యోధన దుశ్శాసన..' (ప్రతిఘటన), 'మాటే మంత్రము..' (సీతాకోక చిలుక), 'సుందరి నీవే..' (దళపతి) వంటి సూపర్‌హిట్ పాటలెన్నో ఆమె పాడారు. కోట్లాది మంది హృదయాలను తన గానంతో ఓలలాడించిన దక్షిణాది స్వరకోకిల ఎస్ జానకి. తరాల అంతరాలను తుడిచేస్తూ, కొన్ని కోట్ల మందికి జోలపాటగా, మరెందరికో ప్రేమ గీతంగా మారిన మధురమైన గొంతు జానకమ్మది.

# పారే నీటిని ఎత్తిపోయగలిగితే.. బ్యారేజీలెందుకు?

(మొదటి పేజీ తరువాయి)

హరీశ్‌రావుల కిలాడీ కమిటీ ప్రజలను వంచించి.. బ్యారేజీలు కొట్టుకుపోయేలా చేయాలనే కుయత్నం చేస్తోందని ఆక్షేపించారు. ఎంపీ ఈటల రాజేందర్ కూడా ఆ గజదొంగల గుంపులో చేరారని మండిపడ్డారు. బ్యారేజీల పునరుద్ధరణ ప్రక్రియ చేపట్టామని, ఆ పనులు పూర్తయ్యాకే ఎత్తిపోతలు చేపడతామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి శనివారం మంత్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలోని క్యాంపు కార్యాలయం (బోధి)లో ఉప ముఖ్యమంత్రి భట్టి , నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. "ప్రాణహితలో నీళ్లు పారినంత మాత్రాన ఎత్తిపోయలేం. పంపుల హెడ్ తగిలే దాకా నీటిని నిల్వ చే యాలి. అంటే మేడిగడ్డ,అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లు మూసి, నీళ్లు నిల్వ చేస్తే తప్ప నీటిని ఎత్తిపోయలేం. ఉదాహరణకు మేడిగడ్డ బ్యారేజీ 89 మీటర్ల ఎత్తులో ఉంది. అక్కడి నుంచి నీటిని అన్నారం బ్యారేజీకి ఎత్తిపోసేందుకు కన్నెపల్లి వద్ద పంపుహౌస్ నిర్మించారు. ఈ పంపుహౌస్ నుంచి నీటిని ఎత్తిపోయాలంటే.. మేడిగడ్డలో 93.5 మీటర్ల మేర నీటి నిల్వ ఉండాలి. అంటే కనీసం ఐదారు టీఎంసీల నీటిని నిల్వ చేస్తేనే ఎత్తిపోయడం సాధ్యం. పైన ఉన్న అన్నారం, సుందిళ్ల దగ్గరా ఇదే పరిస్థితి. వరుసగా ఒకదాని నుంచి మరో దానికి నీటిని ఎత్తిపోస్తే తప్ప ఎల్లంపల్లికి చేరవు. కానీ మూడు బ్యారేజీలు కూడా నీటి నిల్వకు పనికిరావని, నిల్వ చేస్తే ముప్పు తప్పదని ఎన్డీఎస్ఏ పదిసార్లు చెప్పింది. అంతేకాదు బ్యారేజీల గేట్లు మూ యకుండా పంప్‌చేస్తే.. ఆ నీరు ఎల్లంపల్లికి వెళ్లదు. తిరిగి వెనక్కే వస్తుంది" అని రేవంత్ స్పష్టం చేశారు. కానీ కన్నెపల్లి పంపులు నడపాలని.. అన్నారం, సుం దిళ్ల నింపాలని బీఆర్ఎస్ నేతలు కనీస బుద్ధిజ్ఞానం లేకుండా వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు.

### కిలాడీ కమిటీలోకి ఈటల రాజేందర్..

తమ ముందు ఇప్పుడు రెండు కమిటీల నివేదికలు ఉన్నాయని.. ఒకటి ఎన్డీఎస్ఏ కమిటీ అయితే, మరొకటి కిలాడీ కమిటీదని రేవంత్ ఎద్దేవా చేశారు. కిలాడీ కమిటీకి చైర్మన్ కేసీఆర్, సభ్యులు కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్ అని విమర్శించారు. తాము ఏ కమిటీ చెప్పింది వినాలని ప్రశ్నించారు. "ఈటల రాజేందర్ పాత సోపతి వైపు మాట్లాడారు. రాజేందర్ అంటే గౌరవమే. కానీ ఆయన మాటలను గౌరవించే పరిస్థితి లేదు. ఆయనకు కొన్ని విజ్ఞప్తులు చేస్తున్నాను. ఒకటి కేంద్ర జలశక్తి శాఖ దగ్గరకు వెళ్లి, ఎన్డీఎస్ఏ చైర్మన్‌ను పిలిపించి కన్నెపల్లి వద్ద నీళ్లు ఎత్తిపోయాలని చెప్పాలి. ఎన్డీఎస్ఏ ఆ పనికి ఒప్పుకొంటే మేం పూర్తిగా సహకరిస్తాం. మూడు బ్యారేజీ ల కాంట్రాక్ట్ హరీశ్‌రావుకే ఇస్తాం. బినామీ కాంట్రాక్టర్లను పెట్టుకున్న హరీశ్‌రావు ఈసారి నేరుగా కాంట్రాక్టర్ కావొచ్చు. ఇక కాళేశ్వరం అవినీతి కేసును సీబీఐకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2025 సెప్టెంబరు 1న జీవో ఇచ్చింది. కానీ చీకటి ఒప్పందం ఆ వి చారణను అడ్డుకుంటోంది? ఇప్పటికైనా సీబీఐ విచారణ చేసేలా ఈటల ప్రయత్నం చేయాలి. ఈటలకు మరో సూచన ఏంటంటే.. కేటీఆర్, హరీశ్‌రావు గజదొంగలు. ఆ దొంగల బ్యాచ్‌లో చేరొద్దు" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇక కాళేశ్వరం అవినీతిలో భాగస్వాములైన తెలంగాణరిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ కూడా తప్పుడు ప్రకటనలు చేస్తోందని మండిపడ్డారు.

### సమగ్ర పునరుద్ధరణ చేశాకే..

మూడు బ్యారేజీలను సమగ్రంగా పునరుద్ధరించాకే నీటి నిల్వ చేయాలని ఎన్డీఎస్ఏ తేల్చిచెప్పిందని సీఎం రేవంత్ గుర్తు చేశారు. అన్నిరకాల పరీక్షలు చేసి, పునరుద్ధరణ కోసం పక్కా డిజైన్లు రూపొందించి, వాటిని ఎన్డీఎస్ఏ, సీడబ్ల్యూసీ (కేంద్ర జలసంఘం)తో మదింపు చేశాక పునరుద్ధరణ పనులు చేపట్టాలని స్పష్టం చేసిందని వివరించారు. "మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ చర్యల కోసం కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ప్రత్యేక సాంకేతిక పర్యవేక్షణ కమిటీ ఏర్పాటుచేసింది. మూడు బ్యారేజీల వద్ద నిర్మాణ లోపాలు ఉన్నాయని కూడా స్పష్టం చేసింది. మూడు బ్యారేజీల డిజైన్, పునరుద్ధరణ ప్రతిపాదనలకు సాంకేతిక సలహాలు ఇవ్వడంతో పాటు నిర్మాణ పనులు, నాణ్యత నియంత్రణ, ఇతర మార్పులు ఏమైనా చేస్తే ఈ కమిటీకి తప్పనిసరిగా తెలియచేయాలని చెప్పింది. సీడబ్ల్యూసీ, ఎన్డీఎ?సఏ కమిటీల నివేదికలకు అనుగుణంగా బ్యారేజీల పునరుద్ధరణ చేపడతాం" అని రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రాణహిత-చేవెళ్ల పథకంలో తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం పూర్తయితే.. సుందిళ్ల బ్యారేజీని మరమ్మతులు చేసి, ఉపయోగిస్తామన్నారు. తుమ్మిడిహెట్టి నుంచి సుందిళ్లకు తరలించి, అక్కడి నుంచి ఎల్లంపల్లికి తరలించాలా? నేరుగా తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లికి తరలించాలా అన్న దానిపై నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు.

### అన్నం తినేవాడు మాట్లాడే మాటలేనా?

'గురు దక్షిణ కోసం నీటిని వదిలిండు. పట్టిసీమ కోసం నీటిని వదులుతున్నారు' అంటూ హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్ తీవ్రంగా మండిపడ్డారు. 2015లోనే పట్టిసీమ చేపట్టి నిర్మించారని, ఆ సమయంలో ఆపకుండా హరీశ్‌రావు, ఆయన మామ గాడిదలు కాశారా అని నిలదీశారు. తెలంగాణ వాదుల ముసుగులో బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టాలని కుట్రలు చేస్తున్నాయని మండ పడ్డారు. "బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు.. కేసీఆర్ లక్కీ నంబర్ 6 ప్రకారం సిక్స్ పర్సెంట్, హరీశ్‌రావు లక్కీ నంబర్ 3 ప్రకారం మూడు పర్సంట్, బావకు మూడు ఇస్తే.. నాకు 1 పర్సంట్ అని కేటీఆర్ వసూలు చేశారు. మొత్తంగా 10% కమీషన్లు వసూలు చేశారు. ఇప్పుడు హరీశ్ కూడా పాత కమీషన్లు రాబట్టుకోవడానికే తనకు నీటిపారుదలశాఖ ఇవ్వాలంటున్నారు" అని రేవంత్ పేర్కొన్నారు. తెలంగాణ ఉ ద్యమ సమయంలో నారాయణ, చైతన్య సంస్థలు తెలంగాణ ప్రజల రక్తం పీలుస్తున్నాయని హరీశ్ అన్నారని.. ఇప్పుడదే ఆంధ్రా విద్యాసంస్థలను బ్లాక్ మెయిల్ చేసి పాలు అమ్ముకుంటున్నారని ఆరోపించారు.

# భారత్–న్యూజిల్యాండ్ మైత్రి బలోపేతం

### ఇరుదేశాల మధ్య 10 కీలక ఒప్పందాలు

### న్యూజిల్యాండ్ 'కియా ఓరా మోదీ' ఎన్ఆర్ఐ సభలో భారత ప్రధాని మోదీ

వెల్లింగ్టన్, జూలై 11: 'భారత్ - న్యూజిల్యాండ్ బంధం మరింత బలోపేతమవుతున్నది. ఇరుదేశాల మధ్య 10 కీలక ఒప్పందాలు కుదిరాయి. ద్వైపాక్షిక బంధాల్లో ఇదొక చారిత్రాత్మక మైలురాయి. 2030 నాటికి రెండు దేశాల మధ్య రూ.35 వేల కోట్ల వాణిజ్యమే లక్ష్యం' అని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. ఇటీవల రెండు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్) తర్వాత, తాజాగా మోదీ పర్యటన ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. మూడు దేశాల పర్యటనలో భాగంగా శనివారం మోదీ న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ చేరుకున్నారు. అక్కడ ఆయనకు ప్రవాస భారతీయులు ఘనస్వాగతం పలికారు. ఆ దేశ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ స్వయంగా ఎయిర్‌పోర్టుకు వచ్చి ఆహ్వానించారు. అక్కడి కళాకారులు మావోరీ సంప్రదాయ నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. తర్వాత ఇదే నగరంలో 'కియా ఓరా మోదీ' పేరిట నిర్వహించిన ప్రవాస భారతీయుల (ఎన్ఆర్ఐ) సభలో మోదీ ప్రసంగించారు. నమ్మకం, స్నేహం అనే రెండు అంశాలపై భారత్ న్యూజిలాండ్ బంధం నిలబడిందని అభివర్ణించారు. న్యూజిల్యాండ్‌లో 'వాకా' అనే పదానికి పడవ అనే అర్థం ఉందని, ఆ పదానికి రెండు దేశాల మైత్రికి ప్రతీక అంటూ అభివర్ణించారు. భారత్ ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఒకటి అని ఉద్ఘాటించారు. యూపీఐ ద్వారా దేశంలో ప్రతి నెలా బిలియన్ల కొద్దీ డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయని వివరించారు. డ్రోన్ టెక్నాలజీ, స్పేస్ ఎకానమీలో భారత్ కొత్త శిఖరాలను తాకుతున్నదని కొనియాడారు. ప్రపంచంలోనే మహిళలకు మొట్టమొదట ఓటు హక్కు కల్పించిన దేశం న్యూజిలాండ్ అని కీర్తించారు. ఈ దేశంలోని కొన్ని ప్రాంతాలకు భారత్ సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఖండాలా, ఎక్కడో బొంబాయి హిల్స్, కోరమండల్, కలకత్తా స్ట్రీట్, ఢిల్లీ క్రెసెంట్, అమృత్‌సర్ వీధి అని పేర్లుండటం విశేమని పేర్కొన్నారు. ఆ దేశ ప్రధాని లక్సన్ మాట్లాడుతూ.. 21వ శతాబ్దాన్ని భారత్ శాసిస్తుందని కొనియాడారు. తర్వాత మోదీ ఆ దేశం నుంచి 'గార్డ్ ఆఫ్ ఆనర్' స్వీకరించారు.

### ప్రధాన ఒప్పందాలివే..

అక్లాండ్‌లో ఇరు దేశాధినేతలు ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలపై సుదీర్ఘంగా చర్చించారు. భేటీలో భారత్ న్యూజిల్యాండ్ మధ్య రక్షణ, సముద్ర జలాల భద్రతా (మ్యారిటైమ్ సెక్యూరిటీ) రంగాల్లో కీలక ఒప్పందాలు కుదిరాయి. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో శాంతి భద్రతల కోసం వార్షిక మ్యారిటైమ్ సెక్యూరిటీ ఏర్పాటుకు అంగీకారం లభించింది. ఇండియన్ నేవీ, న్యూజిలాండ్ డిఫెన్స్ ఫోర్స్ మధ్య పరస్పర లాజిస్టిక్స్ సపోర్ట్ ప్యాక్ట్ కుదిరింది. భూజలాలపై అధ్యయనం (హైడ్రోగ్రఫీ), విపత్తు నిర్వహణ రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంచుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. డెయిరీ, ఫుడ్ టెక్నాలజీ రంగాల్లో సరికొత్త భాగస్వామ్యానికి ఇరుదేశాలు శ్రీకారం చుట్టాయి. న్యూజిలాండ్ సాంకేతిక నైపుణ్యాలను భారత్, భారత్ పరిధిలోని మార్కెట్ అవకాశాలను న్యూజిల్యాండ్ అందిపుచ్చుకోనుంది. పాల ఉత్పత్తుల నాణ్యత పెంపునకు ఈ నిర్ణయం ఎంతో కీలకం కానుంది. సంస్కృతి, మ్యారిటైమ్ హెరిటేజ్, ఓషన్ రీసెర్చ్ రంగాల్లోనూ కీలక ఒప్పందాలు జరిగాయి. సముద్ర పరిశోధనల్లో రెండు దేశాలు ఉమ్మడిగా ముందుకు వెళ్లాలని ఇరు దేశాధినేతలు నిర్ణయించారు. సాంస్కృతిక మార్పిడి ద్వారా ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలు మెరుగవుతాయనేది లక్ష్యం. క్రీడలు, పర్యాటక రంగాల అభివృద్ధికి ఇరు దేశాల మధ్య ప్రత్యేక ఒప్పందం కుదిరింది.

### మోదీ భావోద్వేగం

'కియా ఓరా మోదీ' పేరిట నిర్వహించిన ప్రవాస భారతీయుల (ఎన్ఆర్ఐ) సభలో మోదీ ఒకింత ఉద్వేగానికి గురయ్యారు. 40 ఏళ్ల తర్వాత ఒక భారత ప్రధానిగా తానున న్యూజిల్యాండ్ పర్యటనకు వచ్చానని, ఇది 140 కోట్ల భారతీయుల తరఫున తనకు దక్కిన అరుదైన గౌరవమని భావోద్వేగానికి గురయ్యారు. తాను భారత రాజకీయాల్లో క్రియాశీలకంగా లేని రోజుల్లో, ప్రజాప్రతినిధిగా లేని రోజుల్లో తాను న్యూజిల్యాండ్‌ను సందర్శించిన సంగతిని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. నాడు న్యూజిల్యాండ్‌వాసులు తనకు మఫ్లర్, టోపీ, చేతి గ్లౌజెస్ బహుమతిగా ఇచ్చారని, మళ్లీ ఇన్నేళ్ల తర్వాత ఇదే దేశానికి చెందిన ఒక స్నేహితుడు తనకు మఫ్లర్ ఇచ్చాడని కంటతడి పెట్టారు.

# ప్రాణాపాయ పరిస్థితిలో ఆదుకోని జర్నలిస్ట్ ల హెల్త్ కార్డులు

- జర్నలిస్ట్ కార్డులతో వైద్యానికి నిరకారిస్తున్న కార్పొరేట్ హాస్పిటల్స్
- పథకం ఉంది, ప్రాణం లేదు
- అక్రిడేటెడ్ జర్నలిస్టుల హెల్త్ కార్డులు – కార్పొరేట్ ఆసుపత్రులు గేటు బయటికి పంపుతున్నాయి. 18 నెలలుగా పెండింగ్ లో బిల్లులు
- రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్ట్ ల హెల్త్ కార్డులతో క్యాష్ లెస్ ట్రీట్మెంట్ కోసం జర్నలిస్ట్ ల ఎదురు చూపు

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు) జులై 11**



ఇల్లందు :ప్రాణాలకు తెగించి నిజాలు రాసే జర్నలిస్టులకు రక్షణగా తెలంగాణ ప్రభుత్వంప్రారంభించిన జర్నలిస్ట్ హెల్త్ కార్డ్ పథకం ఇప్పుడు పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. 2026 జనవరిలో కొత్త మార్గదర్శకాలు, బడ్జెట్ పెంపు చేసినా ఫలితం మాత్రం సున్నా.పథకం వివరాలు – కాగితంపైకవరేజి: కుటుంబానికి ఏడాదికి 10 లక్షలులబ్ధిదారులు:తెలంగాణ లో 27,000 అక్రిడేటెడ్ జర్నలిస్టులు

**నెట్వర్క్: 45 ప్రభుత్వ ఆసుపత్రులు ం 150 కార్పొరేట్ ఆసుపత్రులు**

సేవలుఒపీ డి లు ఐపీడీ సర్జరీ, ఎమర్జెన్సీ, డయాలసిస్, క్యాన్సర్ చికిత్స2026 బడ్జెట్: 50 కోట్లు కేటాయింపుక్షేత్రస్థాయి వాస్తవం – చేదు నిజంగత 18 నెలలుగా ఈ పథకం పూర్తిగా కుంటుతోంది.ప్రధాన సమస్యలు:నిరాకరణలు: హైదరాబాద్ లోని అపోలో, యశోద, కిమ్స్, కేర్ లాంటి పెద్ద కార్పొరేట్ ఆసుపత్రులు "బిల్లులు రావడం లేదు" అని స్పష్టంగా చెబుతున్నాయి. జనవరి 2026 నుండి ఇప్పటివరకు 60ం కేసులు తిరస్కరించబడ్డాయి.బిల్లుల పెండింగ్: ప్రభుత్వం ఆసుపత్రులకు చెల్లించాల్సిన బకాయిలు 42 కోట్లు దాటాయి. కొన్ని బిల్లులు 10 నెలలుగా పెండింగ్.టెక్నికల్ గందరగోళం: కొత్త పోర్టల్ లో అప్డేట్ కాకపోవడం, కార్డు స్కాన్ కాకపోవడం లాంటి సమస్యలు.

అవగాహన లేమి: చాలా ఆసుపత్రుల సిబ్బందికే ఈ కార్డు గురించి సరైన అవగాహన లేదు.జిల్లాల వారీగా పరిస్థితిహైదరాబాద్: 70% ఆసుపత్రులు నిరాకరణ. ఎక్కువ కేసులు ఇక్కడే.వరంగల్, ఖమ్మం, నిజామాబాద్: 50% ఆసుపత్రులు మాత్రమే అంగీకరిస్తున్నాయి.

గ్రామీణ జిల్లాలు: ప్రభుత్వ ఆసుపత్రులపైనే ఆధారపడాల్సి వస్తోంది.జర్నలిస్టుల గొంతుక కరోనా సమయంలో రోడ్లపైకి వెళ్లి రిపోర్టింగ్ చేశాం. ఇప్పుడు ఒక జర్నలిస్ట్ కు హార్ట్ అటాక్ వస్తే కార్డు చూపించినా అడ్మిట్ చేసుకునే పరిస్థితి లేదు 3 న్నుండి 6 లక్షలుఅప్పుచేసిచికిత్సచేయించుకో వలసిన పరిస్థితి – తెలంగాణ లో గుర్తింపు పొందిన 27 వేల మంది జర్నలిస్ట్ లు ఉన్నాం. కానీ మా ఆరోగ్యం గురించి పట్టించుకునే వారు లేరు జర్నలిస్ట్ సంఘాల 5 డిమాండ్లుతక్షణ చెల్లింపులు: పెండింగ్ 42 కోట్ల బిల్లులను 15 రోజుల్లో క్లియర్ చేయాలి.చట్టబద్ధత: హెల్త్ కార్డును అంగీకరించని ఆసుపత్రుల లైసెన్స్ రద్దు చేసే చట్టం తేవాలి.హెల్ప్ డెస్క్: ప్రతి జిల్లాలో 24/7 హెల్ప్ డెస్క్, నోడల్ అధికారి.

పారదర్శకత: ఎంతమందికి చికిత్స అందింది, ఎన్ని బిల్లులు పెండింగ్ అనే డేటా ప్రతి నెలా బహిరంగపరచాలి.కవరేజి పెంపు: 10 లక్షల నుండి 15 లక్షలకు పెంచాలి.ప్రభుత్వం ఏం చెబుతోంది?సమాచార శాఖ కార్యదర్శి: "2026 నిబంధనలు కఠినంగా అమలు చేస్తాం. పెండింగ్ బిల్లులపై ఫైనాన్స్ తో చర్చిస్తున్నాం. వచ్చే నెల నుండి సమస్య ఉండదు" అని హామీ ఇచ్చారు.కానీ గత 3 నెలలుగా ఇదే మాట వింటున్నామని జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నిపుణుల విశ్లేషణ

హెల్త్ పాలసీ నిపుణులు: "పథకం బాగుంది కానీ అమలు మెకానిజం లేదు. ప్రభుత్వం – ఆసుపత్రుల మధ్య ట్రస్ట్ కొరవడింది. ఇది వెంటనే సరిచేయకపోతే పథకం మొత్తం కుప్పకూలుతుంది" అని హెచ్చరిస్తున్నారు.27,000 కుటుంబాలు ఈ కార్డు కోసం ఎదురుచూస్తున్నాయి. కానీ అవసరం వచ్చినప్పుడు అది పనిచేయడం లేదు. ప్రభుత్వం మాటలతో కాదు చేతలతో రుజువు చేయాల్సిన సమయం ఇది. లేకుంటే "జర్నలిస్టుల సంక్షేమం" అనేది ఒక నినాదంగానే మిగిలిపోతుంది.



## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) జులై 11**

శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (జులై 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు, ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరదాని,నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.



## నర్సింగ్ రావు పల్లి గ్రామంలో ఎస్ ఐ ఆర్ పై అవగాహన సదస్సు

**నిజాంసాగర్, జులై 11( ప్రజా తీర్పు)**

నిజాంసాగర్ మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ూ×=) ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది.మండలంలోని నర్సింగ్ రావుపల్లి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తూ అధికారులు విస్తృతంగా సర్వే నిర్వహిస్తున్నారు.ఇప్పటివరకు గ్రామంలో 80 శాతం ూ×= ప్రక్రియ పూర్తయిందని బీఎల్ఓ ఖాజా తెలిపారు.మిగిలిన కుటుంబాల వద్ద కూడా త్వరలోనే సర్వే పూర్తి చేసి అర్హులైన ప్రతి ఓటరిని జాబితాలో నమోదు చేసేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు.గ్రామ ప్రజలు ఇంటి వద్ద అందుబాటులో ఉండి అవసరమైన పత్రాలను సమర్పించి అధికారులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా ూ×= ప్రక్రియను వంద శాతం పూర్తి చేయడమే లక్ష్యంగా సిబ్బంది కృషి చేస్తున్నట్లు తెలిపారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**నిజాంసాగర్ /జులై 11( ప్రజా తీర్పు)**

నిజాంసాగర్ మండలంలోని బంజపల్లి, మాగి, వడ్డేపల్లి, మల్లూరు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను కామారెడ్డి డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ శనివారం పంపిణీ చేశారు.జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ప్రత్యేక చొరవతో అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు త్వరితగతిన మంజూరై అందుతున్నాయని ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వైద్య చికిత్సల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు జవీ=ఖీ ద్వారా అందుతున్న సహాయం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని పేర్కొన్నారు.ప్రతి అర్హత కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు పారదర్శకంగా చేరేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రజా పండరి, గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాలాజీ విద్యాసంస్థల్లో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం

**నర్సంపేట, జులై 11, ప్రజా తీర్పు ప్రతినిధి:**

బాలాజీ విద్యాసంస్థల్లో భాగమైన బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో శనివారం అనగా 11/7/2026 న వన మహోత్సవ కార్యక్రమం పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్ రెడ్డి పాల్గొని సందర్భంగా విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు . ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ "వృక్షో రక్షిత రక్షితః "పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతో దోహదపడతాయని ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని తెలిపారు . మానవ మనుగడకు అవసరమైన ఆక్సిజన్ మొక్కలు అందచేస్తాయని కావున ప్రతి ఒక్కరు వారి పుట్టినరోజు గుర్తుగా ఆవరణలో మొక్కను నాటడం అలవాటు చేసుకోవాలి అన్నారు. అనంతరం వన మహోత్సవం పై డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు గ్రీన్ దుస్తులతో మొక్కలతో పాల్గొన్నారు.

## నేడు కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణాని కి శంకుస్థాపన

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 11.**



ఆదివారం (12 జూలై) జగిత్యాలలో కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన జగిత్యాల జిల్లాలో నూతనంగా ఏర్పాటు కానున్న కేంద్రీయ విద్యాలయం శాశ్వత భవన నిర్మాణానికి 2026 జూలై 12వ తేదీ (ఆదివారం) ఉదయం 11.00 గంటలకు చల్గల్ గ్రామంలో శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ, దివ్యాంగులు, వృద్ధులు మరియు ట్రాన్స్జెండర్ సంక్షేమ శాఖల గౌరవ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శంకుస్థాపన చేయనున్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ , వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత ఒ వస్త్ర పరిశ్రమల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , ప్రభుత్వ విప్ మరియు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి విశిష్ట అతిథిగా హాజరవుతుండగా, జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు దివాకొండ దామోదర్ రావు, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు జి. వంశీకృష్ణ , శాసన మండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, కేంద్రీయ విద్యాలయ సంఘటన హైదరాబాద్ రీజియన్ ఉప కమిషనర్ సంతోష్ కుమార్ వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొననున్నారు. జిల్లాలో నాణ్యమైన కేంద్ర విద్యను అందుబాటులోకి తీసుకురావడంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు ఒక మైలురాయిగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టట్ సీజ్

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) జులై 11**




టేకులపల్లి :ఉదయం 09:30 గంటల ప్రాంతంలో తడకేలపూడి శ రోడ్డు వద్ద, వాహనాల తనిఖీ చేస్తుండగా, లక్ష్మీదేవిపల్లి మండలం, రాందాస్ తండాకి చెందిన నూనావత్ రమేష్, వయస్సు: 37 సంవత్సరాలు, ఖా 28 ు 1656 అను నెంబర్ గల ట్రాక్టర్లో ఇసుకను, ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా శంభుని గూడెం ముర్రేడు వాగు నుండి ఇల్లందు కు తరలిస్తుండగా, టేకులపల్లి పోలీస్ వారు పట్టుకొని, ట్రాక్టర్ ను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది ఇలా అనుమతి లేకుండా ఎవరైనా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



## ధర్మపురిని ప్లాస్టిక్ రహిత కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- ప్లాస్టిక్ తో పర్యావరణానికి పెనుముప్పు
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) జులై 11 :**

ప్లాస్టిక్ తో పర్యావరణానికి పెనుముప్పు పొంచి ఉందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన న్యాయవాది భూంరెడ్డి ధర్మపురి క్షేత్రాన్ని ప్లాస్టిక్ రహిత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో వివిధ అవసరాల నిమిత్తం అందరికీ కావాల్సిన క్లాత్ బ్యాగ్ అందించడానికి ముందుకు వచ్చారు.శనివారం ఉదయం ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్లాత్ బ్యాగులను, పర్యావరణ పరిరక్షణ క్యాప్ లను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత కేంద్రంగా ధర్మపురి పుణ్యక్షేత్రాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా గత కొంత కాలంలో ధర్మపురి క్షేత్రంలో కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంత్రి వివరించారు. ఇందులో భాగంగా "స్వచ్ఛ గోదావరి" " ప్లాస్టిక్ రహిత ధర్మపురి" నినాదంతో ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురిని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఇందుకు అధికారులు సైతం ప్రత్యేక చొరవ తీసుకొని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా న్యాయవాది భూంరెడ్డిని మంత్రి లక్ష్మణ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, మాజీ జెడ్పిటిసి బాదినేని రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలి

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 11.**



వచ్చే ఏడాది ధర్మపురిలో జరిగే గోదావరి పుష్కరాల నాటికీ ప్లాస్టిక్ రహిత ధర్మపురిగా ఉండాలని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం ధర్మపురి మంత్రి క్యాంప్ కార్యాలయంలో జగిత్యాలకు చెందిన ప్రముఖ న్యాయవాది నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి స్వంతగా తయారు చేసిన సేవ్ ధర్మపురి –సేవ్ గోదావరి పేరిట క్యాపులు, బట్ట సంచులను జిల్లా గ్రంధాలయం చైర్మన్ సంఘనబాట్ల దినేష్, మాజీ జెడ్పిటిసి బాధినేని రాజేందర్లతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధర్మపురిలో ప్లాస్టిక్ వాడకుండా, బట్ట సంచులనే వాడాలన్నారు. ఇందుకు జగిత్యాల జిల్లా కలెక్టర్, ధర్మపురి మున్సిపల్ కమిషనర్, టెంపుల్ ఇఓ, తహసీల్దార్ తదితర అధికారుల కు ఆదేశాలు ఇస్తానని చెప్పారు. ధర్మపురి ఆలయంలో కొబ్బరికాయలు, ప్రసాదాల కోసం ప్లాస్టిక్ కవర్లు కాకుండా బట్ట సంచులు వాడేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ధర్మపురి టెంపుల్ లో వాడే బట్ట సంచులకు శ్రీ లక్ష్మీనృసింహ స్వామి బొమ్మ ఉండాలని, దీన్ని దినేష్ బాధ్యత తీసుకుంటారని మంత్రి చెప్పారు.. తానే స్వంతగా బట్ట సంచులకయ్యే ఖర్చులు భరిస్తానని చెప్పారు.. ధర్మపురిలో వ్యాపారంలు,ఇతరంలు,ప్రతి ఒక్కరూ వాడాలని సూచించారు. వచ్చే ఏడాది ధర్మపూరిలో గోదావరి పుష్కరలు జరుగనున్న దృష్ట్యా మధుసూదన్ రెడ్డి చేపట్టిన సేవ్ గోదావరి... సేవ్ ధర్మపురి ఉద్యమంతో ప్రభుత్వం ఆదిశలో చర్యలు తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు.. మంత్రి లక్ష్మణ్ కుమార్ ను మంచి కార్యక్రమన్ని చేపట్టినందుకు మధుసూదన్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి కౌన్సిలర్ ఆనంద్, కఠారి చంద్రశేఖర్ రావు, పెగడపల్లి మార్కెట్ చైర్మన్ రాములు,శ్రీనివాస్, తిరుపతి, నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్‌నగర్ డంపింగ్ యార్డు తొలగింపు కోసం భారీ ధర్నా.. ముందస్తు అరెస్టులు

### షామీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో నాయకులను పరామర్శించిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

**(వినోద్, ప్రజా తీర్పు, జవహర్ నగర్, మేడ్చల్ జిల్లా) జూలై 11**



మేడ్చల్ జిల్లా, జవహర్‌నగర్ డంపింగ్ యార్డును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టనున్న భారీ ధర్నా కార్యక్రమంలో పాల్గొంటారనే కారణంతో శనివారం తెల్లవారు జామున నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్తో పాటు పలువురు అఖిలపక్ష నాయకులను కీసర పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అదుపులోకి తీసుకున్న నాయకులను షామీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు తరలించగా, విషయం తెలుసుకున్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని వారిని పరామర్శించారు. డంపింగ్ యార్డు కారణంగా ఏళ్ల తరబడి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల సమస్యలపై శాంతియుతంగా పోరాడుతున్న నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకోవడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిసింది. డంపింగ్ యార్డు సమస్య కొత్తది కాదు.. ఏళ్లుగా ప్రజల పోరాటం

జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్య కొత్తగా తెరపైకి వచ్చినది కాదు. గత కొన్నేళ్లుగా పరిసర ప్రాంతాల ప్రజలు దుర్వాసన, వాయు కాలుష్యం, భూగర్భ జలాల కలుషితం, ఆరోగ్య సమస్యలపై పదేపదే ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ ఈ సమస్యపై అనేక వార్తా కథనాలు వెలువడ్డాయి. 2021లో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు సంబంధించిన అధికారిక పత్రాల్లో కూడా జవహర్‌నగర్ డంప్‌సైట్ కారణంగా ఐదు కిలోమీటర్ల పరిధిలోని గ్రామాల్లో భూగర్భ జలాల్లో కలుషిత పదార్థాల స్థాయిపై ఫిర్యాదులు నమోదైనట్లు ప్రస్తావించారు.

2025లో వెలువడిన ఒక పరిశోధనాత్మక కథనం ప్రకారం, జవహర్‌నగర్ ల్యాండ్‌ఫిల్ నుంచి వెలువడే విషపూరిత లీచేట్ కారణంగా పరిసర ప్రాంతాల్లో గాలి, భూగర్భ జలాలు, చెరువులపై ప్రభావం పడుతోందని, కనీసం 12 పరిసర గ్రామాలు ప్రభావితమవుతున్నాయని నివేదించారు. మరో కథనంలో ఈ డంపింగ్ యార్డు 300 ఎకరాలకు పైగా విస్తరించి ఉందని, పరిసర ప్రాంత ప్రజలు దశాబ్దానికి పైగా దీనిపై పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు.

### ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇచ్చినా.. పరిష్కారం కోసం ఎదురుచూపులే

2026 మే 4న జవహర్‌నగర్ యాంటీ డంపింగ్ యార్డ్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి డంపింగ్ యార్డును జనావాసాలకు దూరంగా తరలించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ ప్రతినిధి బృందంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నట్లు అప్పటి వార్తా కథనాలు పేర్కొన్నాయి. జవహర్‌నగర్‌కు ప్రతిరోజూ సుమారు 8 వేల టన్నుల చెత్త తరలిస్తున్నట్లు కూడా ఆ కథనాల్లో వెల్లడైంది.

మే 2026లో జరిగిన అఖిలపక్ష సమావేశంలోనూ జవహర్‌నగర్ డంపింగ్ యార్డు కారణంగా ఏర్పడుతున్న కాలుష్యం, ప్రజారోగ్య సమస్యలపై వివిధ పార్టీల నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు కోటిన్నర జనాభా ఉన్న నగరం ఒకే డంపింగ్ యార్డుపై ఆధారపడటం ఏమిటని ప్రశ్నిస్తూ, సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

### వినతులు ఇస్తున్నారు. ధర్నాలు చేస్తున్నారు. కానీ పరిష్కారం ఎక్కడ?

జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్యపై గతంలో అనేకసార్లు వార్తా కథనాలు వెలువడ్డాయి. ప్రజలు ధర్నాలు చేశారు. అఖిలపక్ష నాయకులు సమావేశాలు నిర్వహించారు. ముఖ్యమంత్రికి సైతం వినతిపత్రాలు అందజేశారు. అయినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వెలువడిన మరో అధ్యయనానికి సంబంధించిన కథనం జవహర్‌నగర్ భారీ ల్యాండ్‌ఫిల్ సమీపంలో నివసిస్తున్న చిన్నారుల విద్యపై కూడా పేదరికం, కాలుష్యం, వ్యవస్థాగత నిర్లక్ష్యం ప్రభావం చూపుతున్నట్లు పేర్కొంది. ఇది డంపింగ్ యార్డు సమస్య కేవలం దుర్వాసన లేదా చెత్తకే పరిమితం కాకుండా ప్రజల జీవన ప్రమాణాలు, ఆరోగ్యం, విద్య వంటి విస్తృత అంశాలతో ముడిపడి ఉందనే ఆందోళనను మరింత పెంచుతోంది.

### ప్రజల సమస్యను పరిష్కరిస్తారా, నిరసన గొంతులను అడ్డుకుంటారా?

జవహర్‌నగర్ డంపింగ్ యార్డు కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపేందుకు సిద్ధమైన నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం కంటే, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరుతున్నారు.

దుర్వాసన నుంచి విముక్తి ఎప్పుడు? కలుషితమైన గాలి, నీటి సమస్యలకు పరిష్కారం ఎప్పుడు? జవహర్‌నగర్ డంపింగ్ యార్డుపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించేది ఎప్పుడు? అనే ప్రశ్నలకు సమాధానం కావాలని పరిసర ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.



## సైడ్ డ్రైనేజ్ కాలువలు తీశారు.. మట్టి తరలించడం మరిచారు

**(పగడాల రామారావు) రాళ్ల మండల పరిధి )జూలై 11**

గార్ల స్థానిక మండల కేంద్రం వెంకటేశ్వర స్వామి గుడి బజార్ లో డ్రైనేజీ కోసం కొన్ని నెలల క్రితం కాలువను తీశారు. కానీ ఆ మట్టిని తరలించడం మరిచారు, మట్టి కాలువకు పక్కనే ఉన్నందువలన కాలువలో మట్టిపడి సగం పైన బూ డిపోయినాయి వర్షాలు పడుతున్నందున రోడ్డుపైకి మట్టి వస్తున్నందున రోడ్డు బురద మయంగా మారింది, ఈ రోడ్డు వెంబడి వాహనాలు నడిపేవారు పాదచారకులు పిల్లలు .. మూగజీవాలు.ఎక్కడ ఎక్కడపడతారో భయపడుతున్నారు,,వర్షం కురిస్తే బండి ఎక్కడ స్కిడ్ అవుతుందో అని భయపడుతున్నారు. మట్టిని తరలించకుండా అక్కడే ఉంచటం వలన తీసిన కాలువ మొతశీ చెత్తాచెదారం, పేరుకుపోయి,పిచ్చి మొక్కలు పెరిగి దుర్వాసన వస్తుంది దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి దోమల బెడద నుండి విష జ్వరాల వారి నుండికాపాడాలని సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేయాలని, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది లను వెంకటేశ్వర స్వామి బజారు వాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు



## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని గ్రామాల అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు

- రూ.20 లక్షలతో గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి

**నర్సంపేట జూలై 11 ప్రజా తీర్పు**

చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామపంచాయతీ నూతన భవనానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల సమగ్ర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామపంచాయతీలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ గ్రామ పాలనను మరింత బలోపేతం చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బెల్లంపల్లి వంద పడకల ఆసుపత్రిని సందర్శించిన డిఎంహెచ్వో డాక్టర్ నరేందర్ రాథోడ్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జులై 10**



మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ శుక్రవారం బెల్లంపల్లి 100 పడకల ఆసుపత్రిలో డాక్టర్ సుధాకర్ నాయక్ డాక్టర్ రవికుమార్ తో కలిసి క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహార కిట్లను అందజేయడం జరిగినది ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్ ఐదుగురు క్షయ వ్యాధి గ్రస్తులను దత్తత తీసుకొని ఆరు నెలల పాటు పోస్టుకాహార కిట్టులను అందజేయడానికి ముందుకు రావడం జరిగినది ఇందులో భాగంగా బెల్లంపల్లి పరిధిలోని క్షయ వ్యాధి గ్రస్తులకు ఈరోజు పౌష్టికార కిట్టులను అందజేయడం అదేవిధంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల పైన వైద్య సంచాలకులు డాక్టర్ రవితో కలిసి సమీక్ష చేయడం జరిగినది ముఖ్యంగా ఆసుపత్రిలో ప్రసవాలు అసంక్రమణ వ్యాధుల నిర్ధారణ చికిత్సలు క్షయ వ్యాధిగ్రస్తుల నిర్ధారణ చికిత్సలు అవగాహన కార్యక్రమాలు అదేవిధంగా తెలంగాణ డయాగ్నస్టిక్స్ కు రక్త నమూనాల పంపిణీ పరీక్షల వివరములను అసంక్రమణ వ్యాధులు 30 సంవత్సరముల పైబడిన వారందరికీ పరీక్షలు చేయడము వివరాలను నమోదు చేయడము అత్యవసర మందులు పాము కాటు కుక్కకాటు వ్యాక్సినేషన్ ఉంచుకొనడం ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచడం చిన్నపిల్ల నవజాత శిశువుల ఆరోగ్యం కోసం తీసుకుంటున్న చర్యల పైన అందిస్తున్న వైద్య సేవల పైన డాక్టర్ మూర్తి పిల్లల వైద్య నిపుణులతో మాట్లాడి తగు సూచనలు ఆదేశాలు ఇవ్వడం జరిగినది అదేవిధంగా ఈ నెల 13వ తేదీన నిర్వహించు జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా వైద్యులు వైద్య సిబ్బంది ఆశ ఆరోగ్య కార్యకర్తలు తగు సమన్వయంతో పిల్లలకు ఒకటి నుండి 19 సంవత్సరములు నిండిన వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలు తినిపించాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్,సి హెచ్ ఓ శ్రీ నాందేవ్ సబ్,యూనిట్ అధికారి శ్రీనివాస్,క్షయ వ్యాధి సిబ్బంది సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ శశికాంత్, హెల్త్ విజిటర్ వెంకటేశం, ఆస్పత్రికి వైద్య సిబ్బంది నర్సింగ్ అధికారులు జోషీమీన్,ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ బెల్లంపల్లి సిబ్బంది మురళి, హెచ్ ఈ ఓ శ్రీనివాస్,ఆశ ఆరోగ్య కార్యకర్తలు క్షయ వ్యాధిగ్రస్తులు పాల్గొన్నారు





## ఏఐవైఎఫ్ కరీంనగర్ శాఖ నూతన కమిటీ

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జులై 11**

అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్ ) కరీంనగర్ నగర 14వ మహాసభలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి భావండ్లపల్లి యుగంధర్ ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షులుగామ్యాకల రమ ప్రధాన కార్యదర్శిగా కాల్వ శ్రీనివాస్ యాదవ్ ఉపాధ్యక్షులుగా సంపత్ నాయక్ హేమంత్ జువ్వాజి తిరుపతి సహాయ కార్యదర్శిగా శ్రావణ్, బీర్ల స్వాతి కోశాధికారిగా పినమల్ల ఉదయ్ భాస్కర్ లతోపాటు 15 మంది కార్యవర్గ సభ్యులుగా, 21 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నట్టు యుగంధర్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీని ఉద్దేశించి భావండ్లపల్లి యుగంధర్ మాట్లాడుతూ కరీంనగర్ లో ఏఐవైఎఫ్ బలోపేతం చేసి వాడవాడల ఎఐవైఎఫ్ కమిటీలు వేయాలని యువజన హక్కుల సాధన కోసం నగరంలోని యువతను సన్నద్ధం చేసి వారి హక్కుల సాధన లక్ష్యంగా ఉద్యమాలు చేయాలని ఆయన వారిని కోరారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు యుగంధర్ శుభాకాంక్షలు తెలియజేశారు.



## అంబారిపేటలో ఘనంగా కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు ఎండపల్లి) జూలై 11:**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని అంబారిపేట గ్రామంలో బిజెపి జిల్లా నాయకులు మామిడిపెల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మామిడిపల్లి ప్రసాద్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బండి సంజయ్ సారథ్యంలో జిల్లా, మండల పరిషత్ ఎన్నికల్లో అధిక సీట్లు బిజెపి కైవసం చేసుకోవడమే కాకుండా, సార్వత్రిక ఎన్నికల్లో సైతం తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. తెలంగాణలో బిజెపి పార్టీ అభివృద్ధికి, హైందవ సనాతన ధర్మాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో బండి సంజయ్ సఫలీకృతుడయ్యాడని మామిడిపల్లి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## యూసుఫ్ నగర్‌లో ఘనంగా వనమహోత్సవం..

### గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో మొక్కల నాటకం

**కోరుట్ల జూలై 11 (ప్రజాతీర్పు)**

యూసుఫ్ నగర్ గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పల్లి రాణి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాసవేణి రమేష్, గ్రామ కార్యదర్శి పృథ్వీ, పల్లి రాజు, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ శ్రామికులు తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.



## బిజెపి పార్టీలోకి చేరిక

**నర్సంపేట జూలై 11 ప్రజా తీర్పు**

నర్సంపేట నియోజకవర్గం, నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన ఎడ్ల అశోక్ బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ అధ్యక్షతన లిబీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి,యువ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ ఆముదాల రమేష్,సీనియర్ నాయకులు కక్కేర్ల రవి,బర్ల కుమారస్వామి,మండల ప్రధాన కార్యదర్శి తాళ్ళపెల్లి రాము,బోయిని సుధాకర్,పురాణి రమేష్,భట్టు మదన్,దేవేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.




## బండి సంజయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన నర్సంపేట నియోజకవర్గ బీజేపీ శ్రేణులు

**నర్సంపేట జూలై 11 (ప్రజా తీర్పు)**

నర్సంపేట నియోజకవర్గం, లికేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని లిభారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా॥ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బండి సంజయ్ దేశ, రాష్ట్ర సేవలో, పార్టీ బలోపేతంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామ గ్రామానికి,మారుమూల తండాలకి తీసుకెళ్లడంలో ఆయన చూపుతున్న నాయకత్వం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డెపెల్లి నర్సింహా రాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, యువ మోర్చా జిల్లా నాయకులు జూలూరి మనీష్,కుంభం కోమల్ రెడ్డి,జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు బానోత్ రమేష్ నాయక్,మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు షేక్ ఖలీల్,పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్,జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్,యువ మోర్చా జిల్లా నాయకులు అచ్చ దయాకర్,సూత్రపు సరిత,జిల్లా నాయకులు,మండల నాయకులు,సీనియర్ నాయకులు,ముఖ్య నాయకులు,వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు...



## పిఆర్ ముదిరాజ్ సేవా సమితి నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

- సేవా సమితి నాయకులు గ్రామ కుల పెద్దలు హాజరయ్యారు

**నర్సంపేట జూలై 11 ప్రజా తీర్పు**

వరంగల్ జిల్లా, సంగెం మండలం, ఎల్గుర్ రంగంపేట ఇటీవలి కాలంలో అనారోగ్య కారణంగా బోనాల రాజు ముదిరాజ్ అకాల మరణం కావటంతో అతని భార్య మరియు కుటుంబానికి పి.ఆర్ ముదిరాజ్ సేవా సమితి వెంటనే ఆర్థిక సాయం అందించింది. సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు పెసరు రాజన్న ఆదేశాల మేరకు, రాష్ట్ర నేత సింగారపు రామకృష్ణ ముదిరాజ్ నాయకత్వంలో, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ బోనాల భగత్ ముదిరాజ్ సూచనపై స్థానిక కుల పెద్దల సమక్షంలో బాధిత కుటుంబ సభ్యులు శ్రీదేవి, సిద్దు లకు రూ.15,000 ఆర్థిక సహకారం అందజేసారు తదనంతరం జిల్లా బాధ్యుడు తాళ్ళ రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ "ప్రతి ముదిరాజ్ బిడ్డ దానం చేసే స్థాయికి ఎదుగాలి" సమాజంలో గర్వంగా జీవించడానికి విద్యే సరైన మార్గం బంగారు భవిష్యత్తుకు కొలమానం అన్నారు.. పి.ఆర్ ముదిరాజ్ సేవా సమితి నిరుపేద కుటుంబాలకు చేయూత ఇవ్వడమే మా లక్ష్యం." సేవా సమితి వ్యవస్థాపక పెద్దలు పెసరు రాజన్న అండదండలు మరియు దాతల సహకారంతోలి ఈ విధమైన సేవలు కొనసాగుతాయని ఆయన చెప్పారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారులు పులి సదానందం ముదిరాజు, సింగారపు రామకృష్ణ ముదిరాజు వరంగల్ జిల్లా బాధ్యులు తాళ్ళ రవీందర్ ముదిరాజ్ హనుమకొండ జిల్లా బాధ్యులు అమ్మ శ్యామ్ ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లిజిల్లా డైరెక్టర్ బోనాల భగత్ ముదిరాజ్ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు లిబోనాల లక్ష్మణ్ ముదిరాజ్ గ్రామ కుల పెద్దలు బోనాల సాంబయ్య ,శంకర్ బోనాల శ్రీనివాస్ ఎల్లస్వామి నాగరాజు వీరస్వామిలి లిమృతిని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పీఆర్ ముదిరాజ్ సేవా సంస్థ బాధిత కుటుంబానికి అవసరమైన మద్దతును, మనోధైర్యం అందిస్తూ సమాజ సేవ కార్యాలను కొనసాగిస్తోందని లిపి.ఆర్ ముదిరాజ్ సేవా సమితి విజ్ఞప్తి చేసింది



## ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**కోరుట్ల జూలై 11 (ప్రజాతీర్పు)**

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెం ట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మది నోత్సవాన్ని పు ˆస్కరించుకుని కోరుట్ల పట్టణంలో బీజేపీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ చౌరస్తాలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం స్థానిక సీఎంఎస్ గార్డెన్‌లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. సుమారు 100 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బండి సంజయ్ కుమార్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించి, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్లు సోరుపాక రమాదేవి--రమేష్, కలల రాధా--సాయిచంద్, గూగులావత్ శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ పెండెం గణేష్, సీనియర్ నాయకులు రాచమడుగు శ్రీనివాసరావు, చిరుమల్ల ధనుంజయ్, పోతుగంటి శ్రీనివాస్, గిన్నెల అశోక్, కట్కం వినయ్, జక్కుల ప్రవీణ్, గుద్దెటి రాజేందర్, బండారు వెంకటి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు సాడిగే మహేష్, గుండేటి సంజీవ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గోపు ప్రశాంత్, కిసాన్ మోర్చా నాయకుడు పల్లె రాజు, బీజేవైఎం నాయకులు రాజు, వాసాల నవీన్, గుండేటి సాయికుమార్, గంద్ర వెంకటేష్, కంతం శ్రీనివాస్‌తో పాటు బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, బండి సంజయ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భూముల రీసర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జులై 11**



రాష్ట్రంలో భూముల రీసర్వే కార్యక్రమాన్ని పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి రాష్ట్ర మంత్రి, హైదరాబాద్ నుండి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, గృహ నిర్మాణ శాఖ ఎం.డి. వి.పి. గౌతమ్, సెర్ప్ సి.ఈ.ఓ. దివ్య దేవరాజన్ లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భూముల సర్వే, రీసర్వే కార్యక్రమం అమలు, పురోగతి, చేపట్టాల్సిన కార్యాచరణ, భూ భారతి, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడక గదుల ఇండ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రెవెన్యూ మ్యాపులు అందుబాటులో లేని గ్రామాలకు శాశ్వత భూ రికార్డుల రూపకల్పన లక్ష్యంగా ప్రభుత్వం సమగ్ర సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ప్రతి జిల్లాలో ఎంపిక చేసిన 70 గ్రామాలలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, జి.పి.ఎస్. ఆధారిత సర్వే పరికరాలు, డిజిటల్ మ్యాపింగ్ విధానాలను వినియోగిస్తూ రీసర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రతి దశలో పారదర్శకత, ఖచ్చితత్వం పాటించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు పురోగతిని సమీక్షించాలని, అవసరమైన చోట తక్షణ నిర్ణయాలు తీసుకుని ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామస్థులకు సర్వేపై పూర్తి అవగాహన కల్పించి, వారి అభ్యంతరాలు, సందేహాలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమగ్ర సర్వే పూర్తయిన అనంతరం రాష్ట్రంలో భూ రికార్డులు మరింత ఖచ్చితత్వంతో సిద్ధమవడంతో భూ వివాదాల పరిష్కారం సులభతరం అవుతుందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారానికి కారణాలను గుర్తించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూ భారతిలో భూ రీ-సర్వే కొరకు శిక్షణ పొందిన 5 వేల 700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను,వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాలలో చేపట్టిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల మేరకు పరిష్కరించి, అర్హులైన వారికి నోటీసులు త్వరితగతిన జారీ చేయాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ భూముల రీ సర్వే, భూభారతి, సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు ఇతర ప్రభుత్వ పథకాల అమలులో నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జూలై 11**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా పార్టీ శ్రేణులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ లు , స్వీట్ల పంపిణీ, ప్రత్యేక పూజలు , అన్నదానాలు, సేవా కార్యక్రమాలతో జిల్లా వ్యాప్తంగా సంబరాలను ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ పట్టణం నార్త్ జోన్ అధ్యక్షులు పాదం శివరాజ్ ఆధ్వర్యంలో స్థానికంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లను పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో చిగురి రవీంద్ర కొమ్మెర రవీంద్ర రెడ్డి పైడి ప్రసాద్ నేదునూరి అనిల్ వినయ్ నిఖిల్ కరుణాకర్ యుగేందర్ రెడ్డి జితేందర్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.గన్నేరువరం మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఉత్సాహంగా కేక్ కట్ చేసి, అందరికీ స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ఏలేటి చంద్రారెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు మచ్చ బాలరాజు మండల ప్రధాన కార్యదర్శులు పుల్లెల రాము,బొమ్మాడి సురేందర్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు గాలిపెల్లి శంకర్ కార్యదర్శి చెక్కిళ్ల చంద్రయ్య, గన్నేరువరం 8వ వార్డు సభ్యులు మచ్చ సాయికృష్ణ, మండల కార్యవర్గ సభ్యులు గూడూరి జగన్ మునిగంటి లింగయ్య జాలి శ్రీనివాస్ రెడ్డి సిహెచ్ రాజు కుమార్ బూత్ అధ్యక్షులు బోయిని వేణు హనుమండ్ల రాజిరెడ్డి రామిడి కృష్ణమూర్తి దానవేణి ప్రశాంత్ దొగ్గలి జగన్ నాయకులు పుల్లెల జగన్ కొలుపుల వేణు కుర్ర హరీష్ రంగనవేణి సంతోష్ నల్ల జైపాల్ రెడ్డి టేకు అనిల్ కూన ప్రశాంత్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.అలాగే తిమ్మాపూర్ మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నుస్తులాపూర్ లోకేక్ కట్ చేసి స్వీట్లు పంచుతూ సంజయ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. బీజేవైఎం మహాత్మా నగర్ నాయకులు దుర్శటి అజయ్ , ప్రేమ్ చంద్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ మృత్యుంజయ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తిమ్మాపూర్ మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ మాజీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర్ చారి ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బీజే వైఎం మండలాధ్యక్షులుగడ్డం అరుణ్ జిల్లా నాయకులు కొయ్యడ శ్రీనివాస్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి బుర్ర శ్రీనివాస్ గౌడ్ బూట్ల శ్రీనివాస్ జాడి రాజు పుట్ట ఓంకార్ బండి స్వామి దర్శెట్ రమేశ్ గాండ్ల రాము వేల్పుల ఓదెలు ధోనపాటి ప్రదీప్ రెడ్డి కామెర వెంకటేష్ పిస్కా కృష్ణ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కొత్తపల్లి రూరల్ అధ్యక్షులు కుంట తిరుపతి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవ వేడుకలు విశేషంగా జరిగాయి. కేక్ కటింగ్, స్వీట్ల పంపిణీతో పాటు, రక్తదాన శిబిరాన్ని నిర్వహించి సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు కదార్ల రతన్ , మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఏడో డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు అన్నదానం చేసి సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ వేడుకల్లో బిజెపి నాయకులు తోట సతీష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు ఘనంగా ప్రారంభం

- క్రీడలకు తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పిలుపు

**కోరుట్ల జూన్ 11(ప్రజాతీర్పు)**

జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, రానున్న కాలంలో కేంద్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందని, విద్యార్థులు చిన్ననాటి నుంచే అథ్లెటిక్స్‌పై దృష్టి సారించాలని సూచించారు.అథ్లెటిక్స్ వ్యక్తిగత ప్రతిభను వెలికితీసే క్రీడ అని, ఇందులో గ్రూపు రాజకీయాలకు తావు ఉండదని, ప్రతిభ ఉన్న క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. జిల్లాస్థాయి పోటీల్లో 686 మంది క్రీడాకారులు పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. మారుమూల గ్రామాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహిస్తున్న క్రీడా ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం పెరుగుతుందని, గెలుపు--ఓటములను సమానంగా స్వీకరించే గుణం అలవడుతుందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను డాక్టర్లు, ఇంజనీర్లుగా మాత్రమే కాకుండా క్రీడాకారులుగా కూడా తీర్చిదిద్దేందుకు ప్రోత్సహించాలని సూచించారు. చిన్నారులకు మొబైల్ ఫోన్లకు బదులుగా ఆటలపై ఆసక్తి పెంచితే వారి భవిష్యత్తు మరింత స్వల్పంగా ఉంటుందని తెలిపారు.జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి మాట్లాడుతూ, దేశ ప్రతిష్ఠను ప్రపంచ వేదికపై నిలబెట్టేది క్రీడాకారులేనని అన్నారు. ఈ పోటీల్లో 600, 800, 1500, 2000, 3000, 5000 మీటర్ల మిడిల్ డిస్టెన్స్, లాంగ్ డిస్టెన్స్ రన్నింగ్ పోటీలు నిర్వహించామని తెలిపారు. ఇందులో ప్రతిభ కనబరిచిన 40 మంది క్రీడాకారులను ఈ నెల 18న మెదక్‌లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేసినట్లు వెల్లడించారు.అనంతరం కేరళ హైస్కూల్ సౌజన్యంతో క్రీడాకారులకు మెరిట్ సర్టిఫికెట్లు, పతకాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల కోరుట్ల పట్టణ అధ్యక్షులు ఎం.ఏ. భారతి, స్థానిక వార్డు కౌన్సిలర్ సురేందర్, అథ్లెటిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గజల్లి రాందాస్, బి. కొమురయ్య, కోశాధికారి, క్రీడా ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవి, శంకర్, గంగాధర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సముద్రంలో బతుకులు సమాధి

విహార యాత్ర కోసం వియత్నాంకు వెళ్లిన భారతీయులు ఊహించని ప్రమాదానికి గురయ్యారు. ఆ దేశంలోని అతి పెద్ద ద్వీపమైన ఫూ క్వక్‌కు సమీపంలో ఉన్న హాన్ మే రుట్ న్గోయ్ ద్వీపం దగ్గర పడవ(స్పీడ్ బోట్)లో విహరిస్తుండగా ఆకస్మాత్తుగా అది బోల్తా పడటంతో 15 మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో ముగ్గురు ఏపీ వ్యక్తులు, పది మంది తమిళులు, ఇద్దరు కేరళ వాసులు ఉన్నట్టు ఆయా రాష్ట్రాల సీఎంలు ప్రకటించారు.

# అశ్వారావుపేటలో గులాబీ పరిమళం.. 'కారు' స్పీడ్ పెంచిన తాటి!

- ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో 'తాటి' మార్క్.. ప్రతిపక్షంలో ఉన్నా తగ్గని పవర్!
- స్వచ్ఛందంగా తాటి పుట్టినరోజు వేడుకలు .. ప్రత్యర్థుల గుండెల్లో దడ దడ...!

**అశ్వారావుపేట,జూలై 11(ప్రజా తీర్పు )**

పేట నియోజకవర్గంలో ప్రజాభిమానాన్ని మూటగట్టుకున్న సీనియర్ నేత.. ఆయనే అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర తొలి ట్రైకార్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు. ప్రస్తుతం రాష్ట్రంలో పొలిటికల్ సీన్ మారినా, తాటి వెంకటేశ్వర్లు క్రేజ్ మాత్రం అస్సలు తగ్గలేదు. అశ్వారావుపేట నియోజకవర్గంలో అధికార పక్షం కంటే ఒక అడుగు ముందే ఉంటూ, ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల్లోకి దూసుకెళ్తూ అశ్వారావుపేటలో కారు స్పీడును టాప్ గేర్‌కు తీసుకెళ్లారు.

### గులాబీ జెండాల రెపరెపలు..కేడర్‌లో ఫుల్ జోష్!

రోజుకో గ్రామం.. పూటకో కార్యక్రమం అన్నట్టుగా తాటి వెంకటేశ్వర్లు నియోజకవర్గాన్ని చుట్టేస్తున్నారు. పార్టీల అతీతంగా ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ పొలిటికల్ గ్రౌండ్‌ను షేక్ చేస్తున్నారు. నియోజకవర్గంలోని ప్రతి గల్లీలోనూ బీఆర్ఎస్ జెండాలు రెపరెపలాడేలా చేస్తూ, అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓడిపోయిందని కాస్త నిరుత్సాహంలో ఉన్న కార్యకర్తల్లో సరికొత్త పొలిటికల్ ఎనర్జీని నింపారు. తాటి దూకుడు చూసి అధికార పక్షం కూడా అప్రమత్తం కావాల్సిన పరిస్థితి ఏర్పడిందంటే ఆయన ఏ రేంజ్‌లో దూసుకెళ్తున్నారో అర్థం చేసుకోవచ్చు.



### బర్త్‌డే వేడుకలతో 'పవర్' ఏంటో చూపించిన సీనియర్ లీడర్!

ఇటీవలే జరిగిన తాటి వెంకటేశ్వర్లు పుట్టినరోజు వేడుకలు కేవలం వేడుకల్లా కాకుండా.. ఒక రేంజ్‌లో బలప్రదర్శనలా సాగాయి. స్వచ్ఛందంగా నియోజకవర్గ వ్యాప్తంగా అభిమానులు, కార్యకర్తలు భారీ ఫ్లెక్సీలు, హోర్డింగులతో అశ్వారావుపేటను గులాబీమయం చేసేశారు. ఊరూరా ఘనంగా జరిగిన ఈ బర్త్‌డే వేడుకలు చూసి ప్రత్యర్థులకు మైండ్ బ్లాక్ అయ్యింది. తాటికి ప్రజా క్షేత్రంలో ఉన్న అసలైన ఫాలోయింగ్ ఏంటో, ఆయనకున్న 'పవర్' ఏంటో ఈ వేడుకల ద్వారా ప్రత్యర్థులకు రాజకీయంగా గట్టి హెచ్చరికలు పంపినట్లయింది. అధిష్టానం నమ్మినబంటు.. వర్గపోరుకు తావులేని లీడర్షిప్! తాటి వెంకటేశ్వర్లుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే మోస్ట్ పవర్ ఫుల్ సీనియర్ నాయకుడిగా గట్టి గుర్తింపు ఉంది. బీఆర్ఎస్ అధిష్టానం దగ్గర ఆయన ఎప్పుడూ 'బెస్ట్ లీడర్'. అందుకే గులాబీ బాస్‌లతో పాటు కేటీఆర్, హరీష్ రావుల నుంచి ఆయనకు తరచూ పిలుపు వస్తుంటుంది. జిల్లా రాజకీయాలపై విశ్లేషణ చేయడంలో తాటి రూటే వేరు. గ్రూపు రాజకీయాలకు, వర్గపోరుకు ఎక్కడా తావు ఇవ్వకుండా, అధిష్టానం సూచనలను తూచా తప్పకుండా పాటిస్తూ, కార్యకర్తలకు కొండంత అండగా నిలుస్తున్నారు. మొత్తానికి అశ్వారావుపేట నియోజకవర్గంలో తాటి వెంకటేశ్వర్లు పెంచిన 'కారు' స్పీడ్.. రాబోయే రోజుల్లో ఎలాంటి పొలిటికల్ టర్నింగ్స్ తీసుకోబోతుందో చూడాలి!

# జవహర్ నగర్ లో ఉద్రిక్తత: 'గో బ్యాక్ డంప్ యార్డ్' ఉద్యమకారుల అణచివేత.. పలువురు నేతల అరెస్ట్!

**(వినోద్, ప్రజా తీర్పు,?జవహర్ నగర్, మేడ్చల్ జిల్లా) జూలై 11**



జవహర్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజల పాలిట శాపంగా మారిన డంప్ యార్డ్ భూతాన్ని ఇక్కడి నుండి తరిమేయాలంటూ స్థానిక ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఉమ్మడిగా చేపట్టిన ఆందోళన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. దశాబ్దాలుగా కాలుష్య కోరల్లో చిక్కుకుని, రోగాల బారిన పడుతున్న ప్రజా గొంతుకలను వినాల్సింది పోయి.. ప్రభుత్వం పోలీసు బలగాలతో అణిచివేసే ప్రయత్నం చేయడంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఘటన వివరాల్లోకి వెళ్తే.. ?కాలుష్యంతో రోజురోజుకూ నరకం చూస్తున్న జవహర్ నగర్ వాసులు, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ నేడు ఉదయం "గో బ్యాక్ డంప్ యార్డ్" నినాదంతో భారీ నిరసనకు దిగారు. డంప్ యార్డ్‌కు నగరంలోని వివిధ ప్రాంతాల నుండి చెత్తను తరలించే లారీలను జవహర్ నగర్ సరిహద్దుల్లోనే నిలిపివేసేందుకు (రాస్తారోకో) ఉద్యమకారులు, ప్రజలు పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చారు సమాచారం ముందుగానే అందుకున్న పోలీసులు ఉదయం నుంచే భారీగా మోహరించి, లారీల రాకపోకలకు అడ్డుపడకుండా నిరసనకారులను అడ్డుకున్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న నాయకులను, స్థానికులను బలవంతంగా ఈడ్చుకెళ్లి వాహనాల్లోకి ఎక్కించారు.

### పోలీస్ స్టేషన్‌లో అపొజిషన్ లీడర్లు

?ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా గళమెత్తిన వివిధ పార్టీల ముఖ్య నేతలను మరియు సామాజిక కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో:కాంగ్రెస్ పార్టీ మాజీ మేయర్ భర్త కోటేష్ గౌడ్ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్,తెరాస పార్టీ స్టేట్ నాయకురాలు లలిత యాదవ్, బీజేపీ తెలంగాణ ఓబీసీ లీడర్? లక్ష్మినారాయణ, నవోదయ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ ఉ ఓబీసీ ఛానల్ రిపోర్టర్ సందీప్.

### మీడియాపైనా ఆంక్షలు.. ప్రజల ఆగ్రహం!

?ఈ నిరసన కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్న ఓబీసీ ఛానల్ రిపోర్టర్, సామాజిక వేత్త అయిన సందీప్‌ను కూడా పోలీసులు అరెస్ట్ చేయడం ఇక్కడ గమనార్హం. ప్రజా సమస్యలను ప్రతిబింబించే మీడియా గొంతు నొక్కడమేనని స్థానికులు మండిపడుతున్నారు.

### ప్రజల డిమాండ్ :

"పాలకులకు ఇక్కడి ప్రజల ప్రాణాల కంటే చెత్త కుప్పలే ముఖ్యమా? కాలుష్యంతో మా పిల్లలు, వృద్ధులు రోగాల బారిన పడుతుంటే ప్రశ్నించే హక్కు కూడా మాకు లేదా? అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు. జవహర్ నగర్ డంప్ యార్డ్‌ను తక్షణమే ఇక్కడి నుండి తరలించాల్సిందే." అని స్థానిక మహిళలు, యువకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం జవహర్ నగర్ ప్రాంతంలో అప్రకటిత లాక్‌డౌన్ వాతావరణం నెలకొంది. పోలీస్ స్టేషన్ వద్దకు కూడా ప్రజలు భారీగా చేరుకుంటుండటంతో పరిస్థితి ఉత్కంఠభరితంగా మారింది.



# హత్యాయత్నం కేసులో నలుగురు నిందితుల అరెస్టు

**(వి వెంకటేష్ ప్రజాతీర్పం మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్ )జులై 11**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కాంట్రాక్టర్ బస్తీకి చెందిన ఫిర్యాదుదారుడు బత్తి సంతోష్,తండ్రి: రమేష్,వయస్సు 33 సం.లు,తన స్నేహితుడు సాగర్‌తో కలిసి 05-07-2026 రాత్రి రాయల్ బార్ అండ్ రెస్టారెంట్‌లో మద్యం సేవిస్తుండగా నిందితులు అక్కడికి వచ్చి వీడియో ఎందుకుతీస్తున్నారు?" అంటూ వాగ్వాదానికి దిగారు. అనంతరం బ్రదర్స్ బేకరీ ఎదుట మళ్లీ ఎదురుపడి గొడవకు దిగగా,ప్రధాన నిందితుడు రాసబత్తుల గణేష్ కత్తితో దాడి చేయగా, మిగతా నిందితులు ఫిర్యాదుదారుడిని పట్టుకున్నారు. ఈ దాడిలో ఫిర్యాదుదారుడికి ఎడమవైపు ఛాతిపై, సాగర్‌కు కుడిచేతి మోచేయిపై రక్తగాయాలయ్యాయి. అనంతరం నిందితులంతా అక్కడి నుంచి, పరారయ్యారు. ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ఈ రోజు మధ్యాహ్నం 12.00 గంటలకు కొత్త బస్టాండ్ సమీపంలో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు బెల్లంపల్లి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాసరావు తెలిపారు.

**అరెస్టు చేసిన నిందితుల వివరాలు**

ా2:అచ్చ శివకుమార్ తండ్రి: లింగయ్య, వయస్సు 30 సం.లు, వ్యవసాయం, నివాసం:చిన్నబూద. ా3:ఒడ్డి వెంకటేష్ తండ్రి: శ్రీనివాస్, వయస్సు 44 సం.లు, ఫోటోగ్రాఫర్,నివాసం: చిన్నబూద. ా4:మహ్మద్ అబిద్ తండ్రి: చాంద్ పాషా, వయస్సు 34 సం.లు, కూలి, నివాసం: హనుమాన్ బస్తీ, బెల్లంపల్లి. ా5:తిప్పని లరాజు తండ్రి: తిప్పని లింగయ్య,వయస్సు 24 సం.లు, వృత్తి: కూలి,నివాసం: చిన్నబూద.

### పరారీలో ఉన్న నిందితుడి వివరాలు

1:రాసబత్తుల గణేష్ తండ్రి:వెంకటేష్, నివాసం:హనుమాన్ బస్తీ,బెల్లంపల్లి.

ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని బెల్లంపల్లి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాసరావు హెచ్చరించారు.

# తెలంగాణ ఆర్థర్ కాటన్... నవాజ్ అలీ జంగ్ బహదూర్

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) జులై 11:**



తెలంగాణ ఇంజనీర్ల దినోత్సవం (తెలంగాణ ఇంజనీర్ నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ జయంతి) సందర్భంగా అలీ నవాజ్ జంగ్ బహదూర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. తదుపరి స్థానిక సీనియర్ ఇంజనీర్ తోట దేవరాజ్ ను శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.... తెలంగాణ చరిత్ర లోనే నవాజ్ అలీ జంగ్ బహదూర్ గొప్ప ఇంజనీరు మాత్రమే కాకుండా దూరదృష్టి గల ప్రణాళికలను ఆచరణలో పెట్టిన ఒక దిగ్గజమని, అందుకే ఆయనను తెలంగాణ ఆర్థర్ కాటన్ అని పిలుస్తారని, గోదావరి డెల్టా నిర్మాణంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సర్ ఆర్థర్ కాటన్ ఎంత మేలు చేశారో, తెలంగాణ రాష్ట్రానికి నవాజ్ అలీ జంగ్ బహదూర్ కూడా అంతే సేవ చేశాడని, నవాజ్ అలీ ఇంజనీరింగ్ నైపుణ్యాలు, దార్శనికత ఇప్పటికీ తెలంగాణ ప్రజలకు మరీ ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి మౌలిక సదుపాయాల పరంగా ఎంతో మేలు చేశారని, నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ 1877 జూలై 11వ తేదీన హైదరాబాదులో జన్మించారని, అప్పట్లో హైదరాబాదులో ఇంజనీరింగ్ కాలేజీలు లేకపోవడంతో ఆ కాలంలో బ్రిటిష్ ఇండియాలోని మద్రాసు వెళ్లి ఉన్నత విద్యను పొందారని, ఈ క్రమంలోనే మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో ఇంజనీరింగ్ పూర్తి చేశారని, ఆ తర్వాత 1899లో నిజాం సర్కార్ లో అసిస్టెంట్ ఇంజనీర్ గా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారని, నిజాం నవాబ్ కాలంలో నవాబ్ అలీ అత్యున్నత సివిల్ ఇంజనీర్ గా పరిపాలనాధికారి ఎనలేని సేవలు అందించారని, 1918 లో చీఫ్ ఇంజనీర్ గా పదోన్నతి పొందారని, దీంతో ఆ పదవిని పొందిన తొలి హైదరాబాద్ వ్యక్తిగా నవాబ్ అలీ చరిత్రలో నిలిచారని, ముఖ్యంగా ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ కాలంలో కీలకపాత్ర పోషించారని, నవాబ్ అలీ నైపుణ్యాన్ని గుర్తించిన ఇంగ్లాండ్ లోని ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఆయన్ని తమ అసోసియేట్ సభ్యుడిగా గుర్తించారని, 1927లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్ (ఇండియా) మొదటి భారతీయ అధ్యక్షుడిగా నవాబ్ అలీ ఎన్నికయ్యారని, తెలంగాణ ప్రాంతంలో మరీ ముఖ్యంగా నిజాం సంస్థానంలో నీటిపారుదల, విద్యుత్ ఉత్పత్తి, భవన నిర్మాణం వంటి అనేక కీలక ప్రాజెక్టులను నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ రూపొందించి అమలు చేశారని, హైదరాబాద్ నగరం అభివృద్ధికి, తెలంగాణ వ్యవసాయ అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిదని, అందుకే ఆయనను తెలంగాణ ఆర్థర్ కాటన్ గా ఇప్పటికి కీర్తిస్తారని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద, మిత్రులు వొడ్నాల భగవంతురావు, గంగాధర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్-2026ను పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.చంద్రయ్య

**వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్ జూలై 11**



ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో నమోదయ్యేలా అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని కాసిపేట మండలం దేవాపూర్ లో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను మండల తహసిల్దార్, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని, ఈనెల 24వ తేదీ వరకు పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు, సూపర్వైజర్లు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో పని చేయాలని, ఓటరు జాబితాలో నమోదు చేసే దిశగా ఇంటింటా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గ్రామంలోని 4 వార్డులను సందర్శించి ఇంటింటి సర్వే, ఎన్యూమరేషన్ ఫారాల పూరింపు ప్రక్రియను పరిశీలించారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు చేయాలని, ఫారాల పరిశీలనలో పూర్తి పారదర్శకత పాటిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలలో మరింత విశ్వాసం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను మండల విద్యాధికారితో కలిసి సందర్శించి రిజిస్టర్లు, విద్యార్థుల హాజరు, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. విద్యాభ్యాసం, వసతి, భోజనం, త్రాగునీటి సౌకర్యం, పారిశుధ్యం, ఇతర సౌకర్యాలపై విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులు, ఇతర అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆహార నాణ్యత, మెనూ అమలు తీరును పరిశీలించారు. తెలంగాణ మోడల్ స్కూల్ ను సందర్శించి తరగతి గదులు, గ్రంథాలయం, పాఠశాల ఆవరణను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులలో అభ్యాస నైపుణ్యాలు పెంపొందేలా నాణ్యమైన బోధన అందించాలని, గ్రంథాలయాన్ని సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నాణ్యమైన విద్యపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించి విద్యార్థుల నమోదు పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి మండలం రవీంద్ర నగర్, బూదఖుర్ద్ గ్రామపంచాయతీలలోని కాశిరెడ్డిపల్లి లలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ నెల 24వ తేదీలోగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించి స్పష్టంగా నమోదు చేయాలని, అర్హులైన ప్రతి ఓటరు వివరాలు తప్పనిసరిగా నమోదు అయ్యేలా సృష్టి సారించాలని తెలిపారు. మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలురు, బాలికల పాఠశాలలు, కళాశాలలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యార్థుల హాజరు, పరిసరాలు, భోజనశాల, తరగతి గదులు పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులలో అభ్యసన నైపుణ్యాలను పెంపొందించేలా విద్యా బోధన చేయాలని, విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ధరణి, భూ భారతి పోర్టల్ లు దొందు దొందే

- ఈ పోర్టల్ లతో భారీగా భూ స్కాం
- బిజెపి జిల్లా నాయకులు మామిడిపెల్లి ప్రసాద్

**ఎండపల్లి, జూలై 11 (ప్రజాతీర్పు)**



తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి, ప్రస్తుత అధికార కాంగ్రెస్ చేపట్టిన భూభారతి పోర్టల్ లు దొందూ దొందేనని బిజెపి జిల్లా నాయకులు మామిడిపెల్లి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ పోర్టల్ ల ద్వారా పేదల భూములు భారీ స్థాయిలో ఆక్రమణకు గురయ్యాయని, ఈ పోర్టల్ లు అమల్లోకి వచ్చిన తర్వాత పేద రైతులు తమ భూముల వివరాల కోసం అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నారు. ఈ పోర్టల్ ల సహాయంతో ఉమ్మడి వెల్గటూర్ మండలంలో కొందరు నాయకులు తమ రాజకీయ పలుకుబడితో భూమి యజమానికి తెలియకుండానే భూ రికార్డుల్లో పేర్లు మాయం చేసి తమ బంధువులు, అనుయాయుల పేరున అక్రమంగా భూ బదలాయింపులు చేయించుకున్నారని ఆరోపించారు. దీంతో అసలైన భూ యజమానులు తమ భూములను తిరిగి రికార్డుల్లో చేర్పించుకునేందుకు జిల్లా, మండల కార్యాలయాల చుట్టూ తిరుగుతూ, దరఖాస్తులు సమర్పిస్తూ నానా తంటాలు పడుతున్న అధికారుల్లో మాత్రం కదలిక రావడం లేదని వాపోయారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమ భూ బదలాయింపుల దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి భూ రికార్డులను సవరించాలని డిమాండ్ చేశారు.

# జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

- బిజెపి సిద్దిపేట జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఖమ్మం వెంకటేశం

**కోహెడ జూలై 11 (ప్రజాతీర్పు)**



తనపై సంపూర్ణ విశ్వాసంతో భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు శక్తి మంచం లేకుండా, నిస్వార్థంగా జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన ఖమ్మం వెంకటేశం ప్రకటించారు. తాను జిల్లా స్థాయిలో ప్రధాన కార్యదర్శిగా ఎంపిక కావడానికి సంపూర్ణ ఆశీస్సులు సహాయ సహకారాలు అందించిన కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు ధన్యవాదాలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, సిద్దిపేట జిల్లా నాయకులకు, కరీంనగర్ పార్లమెంట్, హుస్నాబాద్ అసెంబ్లీ పార్టీ నాయకత్వానికి అసెంబ్లీలోని రాష్ట్ర నాయకులు మండల పార్టీ అధ్యక్షులకు తన నియామకానికి సహకరించిన పార్టీ కార్యకర్తలకు పత్రికా మిత్రులకు శనివారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ నాయకత్వం, కేంద్రమంత్రి బండి సంజయ్ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గంతో పాటుగా జిల్లాలో పార్టీ ఎదుగుదలకు జిల్లా అధ్యక్షుడితో కలిసి నిరంతరం పనిచేసి బిజెపి బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. కష్టపడే కార్యకర్తకు అధిష్టానం గుర్తిస్తుంది అనడానికి తనకు పదవే నిదర్శనం అని ఖమ్మం వేంకటేశం తెలిపారు.

# పని దొరక్క నిరాశతో యువకుడు ఆత్మహత్య

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ )జూలై 11**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముక్కట్రావుపేట గ్రామంలో ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ముక్కట్రావుపేట గ్రామానికి చెందిన మేకల గణేష్ (25) తన భార్యతో కలిసి వారం రోజుల క్రితం కూలీ పనుల కోసం హైదరాబాద్‌కు వెళ్లాడు. అక్కడ పని దొరకకపోవడంతో శనివారం తెల్లవారుజామున స్వగ్రామానికి తిరిగి వచ్చారు. అనంతరం ఉదయం భార్యతో జరిగిన కుటుంబ కలహం నేపథ్యంలో ఆమెను పుట్టింటికి పంపించినట్లు తెలిసింది. ఆ తర్వాత ఇంట్లో ఒంటరిగా ఉన్న గణేష్ మధ్యాహ్నానికి ఇంట్లోని ఇనుప పైపుకు చీరతో ఉరివేసుకుని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పని దొరకక తీవ్ర నిరాశకు గురై ఈ ఘటనకు పాల్పడినట్లు మృతుడి తల్లి మేకల శాంతవ్వ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు వెల్గటూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా మృతదేహానికి పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఇన్‌చార్జి ఎస్ఐ రవీందర్ కుమార్ తెలిపారు.



# భర్త మృతిని తట్టుకోలేక మహిళ ఆత్మహత్య

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూలై 11**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం రాపల్లి గ్రామంలో ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రాపల్లి గ్రామానికి చెందిన కల్లేపల్లి గౌతమి (32) కూలి పని చేస్తూ జీవనం సాగించేది. ఆమె భర్త మహేష్ సుమారు తొమ్మిది నెలల క్రితం ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటి నుంచి భర్త మరణాన్ని తట్టుకోలేక, మానసిక వేదనతో పాటు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ తీవ్ర నిరాశకు గురైన గౌతమి శనివారం ఉదయం తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి తల్లి మారంపెల్లి రాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపెల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం. కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు.



## శివుని విగ్రహం ఏర్పాటు కొరకు నాలుగు లక్షల విరాళనం స్వప్న రాజేందర్ రెడ్డి

**పటాన్ చేరు జూలై 07 జాతీర్పు ప్రతినిధి**

జిన్నారం జీవన జ్యోతిర్లింగా ఆలయ ప్రాంగణంలో అజీమల శివుని విగ్రహ ఏర్పాటు కొరకు నాలుగవ వార్డు కౌన్సిలర్ స్వప్న రాజేందర్ రెడ్డి నాలుగు లక్షల సొంత నిధులతో నిర్మిస్తున్న అజీమల శివుని విగ్రహ పనులను పరిశీలించి ఈరోజు ఒక్క లక్ష యాభై వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వంగేటి ప్రతాప్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీకాంత్, నరసింహారెడ్డి, రాజిరెడ్డి, యాదిరెడ్డి, నీలం నర్సింలు, వెంకట్ రెడ్డి, గాండ్ల బ్రహ్మేందర్, వెంకట్ రెడ్డి, బిక్షపతి, వినోద్, రాజు, పనిభూషణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక చేయూత

**రామడుగు, జూలై 11 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబ సభ్యులు జిట్టవేణి అంజయ్య శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందడంతో, వారి కుటుంబానికి మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి ఆర్థిక చేయూత అందించారు. అంజయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన వారు, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అంజయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కారుపాకల నరేష్, మామిడి నర్సయ్య, బోయిని బాలయ్య, పెసరి ఎల్లయ్య, జిట్టవేణి రమేష్, జిట్టవేణి రాజు, జిట్టవేణి రాకేష్ పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం చేసిన ఎన్ఆర్ఐ తోట సత్యం

**రామడుగు, జూలై 11 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు గ్రామానికి చెందిన జిట్టవేణి అంజయ్య శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందడంతో, వారి కుటుంబానికి అండగా నిలుస్తూ ఎన్ఆర్ఐ తోట సత్యం అంత్యక్రియల నిర్వహణ కోసం రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. గ్రామ సర్పంచ్ సమాచారం మేరకు స్పందించిన తోట సత్యం తన సహాయాన్ని నాగి శేఖర్, సముద్రాల శ్రీనివాస్‌ల ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా తోట సత్యం సేవా భావాన్ని గ్రామ ప్రజలు అభినందిస్తూ, ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారి సేవా స్ఫూర్తి మరెందరికో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

# తెలంగాణ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల వ్యవధిలోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించాం

- ఇప్పటివరకు 11 వేల కోట్ల వరకు ఉచిత బస్ ప్రయాణాలు జరిగాయి
- ప్రతి గ్రామానికి =ుజ బస్సులు నడపాలనేది ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర రోడ్డు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**( అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 11**



.తెలంగాణ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల వ్యవధిలోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించామని రాష్ట్ర రోడ్డు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హుజుర్నగర్ లో 3.52 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్న బస్సు స్టేషన్ నిర్మాణానికి రాష్ట్ర ఆహార పౌరసరఫరాలు మరియు నీటి పారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 3.52 కోట్ల రూపాయలతో బస్సు స్టేషన్ నిర్మాణం చేసుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని, తెలంగాణ వ్యాప్తంగా 10,173 ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రజలను గమ్యస్థానాలకు చేర్చడం జరుగుతుందని, 35 లక్షల మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం చేస్తున్నారని ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అందించడం ద్వారా ఇప్పటివరకు 326 కోట్ల ప్రయాణాలు పూర్తయ్యాయని, మహిళలకు 11,400 కోట్ల రూపాయల మేర ప్రయోజనం చేకూర్చామని అన్నారు. మహిళా సంఘాలకు 600 బస్సులను అందించి ఆర్టీసీని బలోపేతం చేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాల న్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తదుపరి ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి పేదవాడి కడుపు నింపేందుకు సన్న బియ్యంతో పాటు, మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. హుజూర్‌నగర్ లో బస్టాండ్ నిర్మాణంతో ప్రయాణాలు మరింత సులభతరం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై నాగిరెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు,మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధికా, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్, ఆర్డీవో శ్రీనివాసులు, తాసిల్దార్ కవిత పట్టణ ప్రజలు తదితరులు అధికారులు పాల్గొన్నారు.

## పోలంపల్లి. గ్రామపంచాయతి సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి సస్పెన్షన్

- తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం 37(1) (ii) (iii) (iv) లలో అధికారాలను దుర్వినియోగం. కలెక్టర్ ప్రతిమ సింగ్.

**(వంజరపు) ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) జులై 11**



మెదక్ జిల్లా పోలంపల్లి గ్రామంలో హరితహరంలో నాటిన మొక్కలను సర్పంచ్ భర్త నరికినారని, గ్రామపంచాయతీ ఫర్నిచర్ ధ్వంసం, మరుగుదొడ్లు కూల్చివేత ఎలాంటి అనుమతులు లేకుండా పంచాయతీకి తాళం వేయడం అభియోగం తూప్రాన్ డివిజనల్ పంచాయతీ అధికారి విచారణ నివేదిక ఆధారంగా చర్యలు చేగుంట మండలం పోలంపల్లి. గ్రామపంచాయతి కొండి రాజ్యలక్ష్మి సర్పంచ్ సస్పెన్షన్ పై జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్ మాట్లాడుతూ డివిజనల్ పంచాయతీ అధికారి తూప్రాన్ సమర్పించిన నివేదిక ప్రకారం సర్పంచ్ భర్త కొండి స్వామి గ్రామ పంచాయితీ పరిధిలో గల హరితహరంలో నాటిన మొక్కలను సర్పంచ్ భర్త నరికినారని, గ్రామ పంచాయితీ ఫర్నిచర్ ధ్వంసం చేసినారని మరియు ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామపంచాయితీ టాయిలెట్స్ కూల్చివేసినారని, గ్రామ పంచాయతీకి తాళంవేసి మరియు పాలక వర్గం సమావేశాలలో పాల్గొంటున్నారని స్పష్టముగా నివేదిక ఆధారంగా తెలియుచున్నది. కొండి రాజ్యలక్ష్మి సర్పంచ్ గ్రా.పం. పోలంపల్లి పేరుతో తన భర్త కొండి స్వామి సర్పంచు గా వ్యవహరిస్తున్నారని స్పష్టంగా తేటతెల్లమవుతుంది. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం 37(1) (ఱఱ) (ఱఱఱ) (ఱఙ) లలో పేర్కొనినట్లు సర్పంచ్ గారు తనలో విహితమై వున్న తన అధికారములను లేదా తన స్థితిని దుర్వినియోగం చేసినారని, తన విధులను నిర్వహించుటలో చెడు నడవడికతో ఉన్నారని నిర్ధారణ అయినందున తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టము 2018 లోని సెక్షన్ 37(5) ప్రకారము కొండి రాజ్యలక్ష్మి సర్పంచ్ గ్రా.పం. పోలంపల్లి, మండలం చేగుంట (06) ఆరు మాసములకు తాత్కాలికముగా తొలగించనైనది (సస్పెండ్). చేయనైనది. అని పేర్కొన్నారు. ఈ సస్పెన్షన్ కాలంలోపోలంపల్లి. గ్రామపంచాయతి కొండి రాజ్యలక్ష్మి తాత్కాలికముగా తొలగించబడిన వ్యక్తి తన పదవీ అధికారములను వినియోగించుటకు, కర్తవ్యములను నిర్వర్తించుటకు అర్హత ఉండదు మరియు అవిశ్వాస తీర్మాణం కొరకు సమావేశమునకు తప్ప, సంబంధిత గ్రామ పంచాయతీ సమావేశములలో పాల్గొనుటకు అర్హులు అని తెలిపారు.



## కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

**రామడుగు, జూలై 11 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు తూర్పటి అనిల్ ఆధ్వర్యంలో గదరవేణి తిరుపతి, పైండ్ల రాజుతో కలిసి 100 మందికి పైగా యువకులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గంగాధరలోని ప్రజా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర అసెంబ్లీ ఎస్సీ సంక్షేమ కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చొప్పదండి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. యువత పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు సమాజానికి, దేశానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, మాజీ ఎంపీటీసీ ఎడవెల్లి నరేందర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ పిండి సత్యం రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ )జూలై 11**



జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానాన్ని తెలంగాణ ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి దేవస్థాన అధికారులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. మంత్రి ముందుగా శ్రీ ఆంజనేయస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం క్షేత్రపాలకుడైన శ్రీ బేతాళస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించగా,ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్ ,రాజేందర్ రెడ్డి లతో పాటుగా ఎసై సందీప్ ఏ ఎసై రమణారెడ్డి పాల్గొన్నారు.

# ఖరీఫ్ పంటల ప్రణాళికలో రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా యంత్రాంగం సూచన

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 11

ఎల్ నినో (జుశ్రీ చీఱశీ) ప్రభావం వల్ల ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (×వీణ) సీజనల్ మరియు పొడిగించిన కాలపరిమితి అంచనాలలో పేర్కొంది. ఈ నేపథ్యంలో, సూర్యాపేట జిల్లా యంత్రాంగం జిల్లాలోని రైతులు తమ ఖరీఫ్ సాగు ప్రణాళికలను సిద్ధం చేసుకునేటప్పుడు తగిన జాగ్రత్తలు వహించాలని సూచిస్తోంది. జూలై మొదటి రోజుల్లో వర్షపాత ధోరణి సాధారణం కంటే చాలా తక్కువగా నమోదైంది. కాబట్టి మారుతున్న వర్షపాత పరిస్థితి, సాగునీటి లభ్యతను బట్టి రైతులు విచక్షణతో కూడిన పంట ప్రణాళికను రూపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.సూర్యాపేట జిల్లాకు సాగునీరు అందించే ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ప్రస్తుత నీటి లభ్యతను నీటిపారుదల శాఖ సమీక్షించింది. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ (చీూ్రా):లి ఈ ప్రాజెక్ట్ జిల్లాలో 2,29,961 ఎకరాల ఆయకట్టుకు నీరందిస్తుంది. దీని మొత్తం నిల్వ సామర్థ్యం 312.05 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 138.21 టిఎంసిల నీరు మాత్రమే అందుబాటులో ఉంది. గత ఏడాది ఇదే కాలంలో 180.00 టిఎంసిల నిల్వ ఉండగా, గత సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుతం 23.22% నిల్వ తగ్గింది. ప్రస్తుత నిల్వలు, రాబోయే ఇన్-ఫ్లోలు (వరద నీరు) మరియు సాగునీటి అవసరాలను పరిగణనలోకి తీసుకుంటే, ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు ఖచ్చితమైన సాగునీటి సరఫరాకు గ్యారెంటీ ఇవ్వలేము. కాబట్టి, ఎన్ఎస్పి ఆయకట్టు పరిధిలోని రైతులు పంటల ఎంపిక మరియు సాగు విస్తీర్ణాన్ని ఖరారు చేసుకునే ముందు సాగునీటి లభ్యతను జాగ్రత్తగా అంచనా వేసుకోవాలని సూచించడమైనది. ఎస్ఆర్ఎస్పి స్టేజ్-×× (లోయర్ మానేరు డ్యామ్):లి ఇది సూర్యాపేట జిల్లాలో 2,13,175 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తుంది. దీని మొత్తం నిల్వ సామర్థ్యం 24.034 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 5.70 టిఎంసిల నిల్వ మాత్రమే ఉంది (గత ఏడాది ఇదే సమయంలో 6.19 టిఎంసిలు ఉంది). ప్రస్తుత నిల్వ స్థితి మరియు రాబోయే వరద నీటి అంచనాల ఆధారంగా, ప్రస్తుత పరిస్థితుల్లో ఖరీఫ్ సీజన్‌కు ఖచ్చితమైన సాగునీటి విడుదలకు హామీ ఇవ్వలేము. ఎస్ఆర్ఎస్పి ఆయకట్టు రైతులు సాగునీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని సాగు ప్రణాళికలు రూపొందించుకోవాలి.

మూసి ప్రాజెక్ట్: సుమారు 30,000 ఎకరాల ఆయకట్టుకు నీరందించే మూసి ప్రాజెక్టులో ప్రస్తుతం 4.460 టిఎంసిల మొత్తం సామర్థ్యానికి గాను 3.54 టిఎంసిల నీరు నిల్వ ఉంది. రాబోయే ఇన్-ఫ్లోల ఆధారంగా, ఈ ప్రస్తుత నిల్వ ఖరీఫ్ సాగునీటి అవసరాలను తీర్చడానికి సరిపోతుందని అంచనా వేయబడింది. అయినప్పటికీ, మూసి ఆయకట్టు పరిధిలోని రైతులు అందుబాటులో ఉన్న సాగునీటిని పొదుపుగా, విచక్షణతో ఉపయోగించుకోవాలని సూచించడమైనది. సూర్యాపేట జిల్లాలో వరి సాగు ప్రధానంగా ఎన్ఎస్పి, ఎస్ఆర్ఎస్పి, మూసి కాల్వల వ్యవస్థలపైనే ఆధారపడి ఉంటుందని వ్యవసాయ శాఖ పేర్కొంది. ప్రస్తుత వాతావరణ అంచనాలు మరియు జలాశయాల్లో తక్కువ నీటి



నిల్వలను దృష్టిలో ఉంచుకుని, సాగునీటి లభ్యత అనిశ్చితంగా ఉన్న చోట రైతులు శాస్త్రీయ పంటల ప్రణాళికను మరియు తగిన పంట మార్పిడి (పంటల వైవిధ్యీకరణ) పద్ధతులను అవలంబించాలని సూచించడమైనది. అక్కడక్కడా కురిసే విడివిడి వర్షాల ఆధారంగానే రైతులు విత్తనాలు చల్లడం లేదా నాట్లు వేయడం వంటివి చేయవద్దని, తమ ప్రాంతంలో కురిసిన వాస్తవ వర్షపాతం, వాతావరణ అంచనాలు మరియు సాగునీటి లభ్యతను పరిశీలించిన తర్వాతే సాగు నిర్ణయాలు తీసుకోవాలని కోరడమైనది. బోరుబావులు, బావులు వంటి ఖచ్చితమైన భూగర్భ జల వనరుల ద్వారా వరి సాగు చేసే రైతులు ఎక్కువ కాలపరిమితి గల వరి రకాలను నివారించి, తక్కువ సాగునీరు అవసరమయ్యే స్వల్పకాలిక వరి రకాలైన ఆర్ఎన్ఆర్ (=చీ=), హెచ్ఎమ్‌టి (ఎమీ), జెజిఎల్ (జీ+ూ), జై శ్రీరామ్, డబ్ల్యుజిఎల్-44 (ఔ+ూ-44), కేఎన్ఎమ్-1638 (ఖచీవీ-1638) మరియు కేఎన్ఎమ్-7715 (ఖచీవీ-7715) వంటి రకాలను సాగు చేయాలి. సాగునీటి లభ్యత అనిశ్చితంగా ఉన్న చోట వరికి బదులుగా పప్పుధాన్యాలు, తక్కువ నీరు అవసరమయ్యే ఇతర పంటలు లేదా తగిన కూరగాయల పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి. అత్యవసర పంటల సలహా (జశీఅఅస్త్రవఅషఎ జతీశీజూ ూ‌ాఎజఅంశీఏ) ప్రస్తుత రుతుపవనాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, రైతులు ఈ క్రింది అత్యవసర పంటల వ్యూహాన్ని అవలంబించాలని సూచించడమైనది: జూలై 15, 2026 లోపు తగినంత వర్షపాతం నమోదైతే బోరుబావులు లేదా బావుల ద్వారా ఖచ్చితమైన నీటి వసతి ఉండి వరి సాగు చేయాలనుకునే రైతులు స్వల్పకాలిక వరి రకాలను ఎంచుకోవచ్చు. వర్షాధార ప్రాంతాలలో లేదా సాగునీటి లభ్యత అనిశ్చితంగా ఉన్న చోట కందులు (=వఎస్త్రతీఖఎ) మరియు పెసర్లు (+తీవవఅస్త్రతీఖఎ) సాగుకు ప్రాధాన్యత ఇవ్వవచ్చు. జూలై 16 నుండి జూలై 30, 2026 మధ్య తగినంత వర్షపాతం నమోదైతే రైతులు ఎక్కువ కాలపరిమితి గల వరి రకాలను పూర్తిగా నివారించాలి. వీలైన చోట కందులు, బొబ్బర్లు (ూశ్రీఖయిఅఖశ్రీబ), మరియు ఉలవలు (ఖశ్రీఖఝఖశ్రీబ) పంటల వైపు మళ్లాలి. ఖచ్చితమైన భూగర్భ జల వనరుల కింద వరి సాగు చేసే వారు కేవలం స్వల్పకాలిక వరి రకాలను మాత్రమే ఎంచుకోవాలి. ఆగస్టు 15, 2026 వరకు వర్షాలు ఆలస్యమైతే ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా కందులు, బొబ్బర్లు, ఉలవలు మరియు తగిన కూరగాయల పంటలను సాగు చేయాలి. ఆగస్టు 15, 2026 తర్వాత తగినంత వర్షపాతం నమోదైతే:లి ఆలస్యమైన రుతుపవనాల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించుకోవడానికి సాగును కేవలం స్వల్పకాలిక మరియు తక్కువ నీరు అవసరమయ్యే కందులు, బొబ్బర్లు, మినుములు (దీశ్రీఖఎస్త్రతీఖఎ), ఉలవలు మరియు తగిన కూరగాయల పంటలకే పరిమితం చేయాలి. అందుబాటులో ఉన్న తేమను కాపాడుకోవడానికి మరియు నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచడానికి రైతులు బిందు సేద్యం (ఐతీఅజూ), తుంపర్ల సేద్యం (ూజూతీఱఅఎశ్రీవతీ), మల్చింగ్ (వీబశ్రీషష్ట్రఅఅస్త్ర), వర్షపు నీటి నిల్వ, ఫామ్ పాండ్స్ (పంట సంజీవని/పంటకుంటలు) మరియు సమతుల్య పోషకాల యాజమాన్యం వంటి నీటి-పొదుపు సాగు పద్ధతులను అవలంబించాలని ఉద్యానవన శాఖ సూచించింది. నీటి లభ్యత అనిశ్చితంగా ఉన్న చోట, స్థానిక పరిస్థితులు మరియు సాగునీటి లభ్యతను బట్టి తక్కువ కాలపరిమితి గల కూరగాయల పంటలు మరియు ఇతర తక్కువ నీటితో పండే ఉద్యానవన పంటలను పరిశీలించవచ్చు. ఖచ్చితమైన సాగునీటి వసతి ఉన్న రైతులు, శాఖాపరమైన సిఫార్సుల ప్రకారం ప్రారంభ దశలో తగిన అంతరపంటలతో పాటు ఆయిల్ పామ్ (ఆయిల్ ఫెడ్) సాగును కూడా చేపట్టవచ్చు. రైతులు ప్రస్తుత వర్షపాత పరిస్థితి, రాబోయే వారాల్లో కురిసే వర్షాల అంచనాలు, వారి ఆయకట్టు పరిధిలోని సాగునీటి లభ్యత, జలాశయాల నీటి నిల్వ స్థితి మరియు వ్యవసాయ, నీటిపారుదల, ఉద్యానవన శాఖలు జారీ చేసే సలహాలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతే సాగు నిర్ణయాలు తీసుకోవాలని కోరడమైనది. నష్టాన్ని తగ్గించుకుని, స్థిరమైన వ్యవసాయ ఉత్పత్తిని సాధించడానికి పంటల ఎంపిక ప్రస్తుత క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా ఉండాలని తెలిపారు

# విధులలో పోలీసులకు క్రీడలు ఉత్సాహాన్ని కలిగిస్తాయి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 11.**



అద్భుతమైన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ జగిత్యాల జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ వార్షిక స్పోర్ట్స్ మీట్--2026 ముగింపు కార్యక్రమం శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ పరేడ్ మైదానంలో ఘనంగా నిర్వహించబడింది. జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందిలో శారీరక దృఢత్వం, మానసిక ఉత్సాహం, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు విధి నిర్వహణలో మరింత సమర్థతను సాధించే లక్ష్యంతో నిర్వహించిన ఈ వార్షిక క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి రత్న పద్మావతి , జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ హాజరై వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన పోలీసు అధికారులు, బ్బందికి ట్రోఫీలు, పతకాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి రత్న పద్మావతి మాట్లాడుతూ... పోలీసు శాఖ ప్రజల భద్రత కోసం ఇరవై నాలుగు గంటలూ సేవలందిస్తోందని, అలాంటి బాధ్యతాయుతమైన విధులు నిర్వహించే సిబ్బందికి శారీరక దారుఢ్యం, మానసిక ప్రశాంతత ఎంతో అవసరమని అన్నారు.ఎంతో పని ఒత్తిడితో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్న పోలీస్ వారికి స్పోర్ట్స్ మీట్ అనేది చాలా అవసరమని ఈ యొక్క స్పోర్ట్స్ మీట్ వల్ల మరింత ఉత్సాహంతో విధులు నిర్వహించవచ్చు అన్నారు. గెలుపు--ఓటములను సమానంగా స్వీకరించి, క్రీడాస్ఫూర్తిని జీవితంలో ప్రతి రంగంలో అలవర్చుకోవాలని సూచించారు.రాబోయే రోజులో జిల్లా పోలీసు శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు మరింత ఉస్తానగా విధులు నిర్వహిస్తారని ఆశిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూ .. క్రీడలలో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో ఈ క్రీడల్లో పాల్గొనడం/పార్టిసిపేషన్ ముఖ్యమన్నారు. ప్రతిరోజు విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి ఆటవిడుపుగా ఇలాంటి క్రీడా పోటీల లో పాల్గొని మానసిక ఉల్లాసాన్ని పొందరని అన్నారు. కష్టపడితేనే క్రీడల్లోనైనా, ఏ వృత్తిలోనైనా ఫలితం ఉంటుందన్నారు. పోలీసులు విధుల్లో ఒత్తిడి నుంచి బయటపడడానికి, శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడానికి క్రీడలు దోహదపడతాయన్నారు. అన్ని క్రీడల్లో హోంగార్డు ఆఫీసర్ నుంచి అధికారుల వరకు మంచి పోటాపోటీ ని ఇస్తూ క్రీడాస్ఫూర్తిని కనబరచాలని అన్నారు. స్పోర్ట్స్ లో ఇన్వాల్వ్మెంట్ ద్వారా జీవితంలో లక్ష్యాలకు దగ్గరగా చేరుకోగలుగుతమని. ఈ యొక్క స్పోర్ట్స్ మీట్ వల్ల ఉద్యోగుల్లో టీం వర్క్ అనేది ఏర్పడుతుందని అన్నారు. టీం వర్క్ వల్ల ఎప్పుడు విజయాలే కలుగుతాయని ఈ యొక్క స్పోర్ట్స్ మీట్ అనేది ఇంత విజయవంతం కావడానికి టీం వర్క్ ముఖ్య కారణం అన్నారు. ఈయొక్క పోలీస్ స్పోర్ట్స్ మీట్ ను ఇంత ఘనంగా నిర్వహించడం లో కృషి చేసిన జిల్లా అదనపు ఎస్పీ, డీఎస్పీలు, మరియు వారి టీం ని జిల్లా ఎస్పీ గారు అభినందించారు. మరియు యొక్క క్రీడా పోటీలను నిర్వహించిన పిఈటిలకు కృతజ్ఞతలు తెలిపారు.



## స్పెయిన్ 26 ఏండ్ల తర్వాత మెరినో మ్యాజిక్ గోల్‌తో సెమీస్‌కు

### 2-1తో బెల్జియంపై విజయం

ఇంగిల్‌వుడ్ (యూఎస్ఏ): టైటిల్ ఫేవరెట్లలో ఒకటైన స్పెయిన్ 26 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఫిఫా ప్రపంచకప్‌లో సెమీఫైనల్ చేరుకుంది. బలమైన బెల్జియం అడ్డుదాటి ట్రోఫీకి రెండు అడుగుల దూరంలో నిలిచింది. శుక్రవారం అర్ధరాత్రి జరిగిన క్వార్టర్ ఫైనల్లో స్పెయిన్ 2-1 తేడాతో బెల్జియంపై ఉత్కంఠ విజయం సాధించింది. ఆట ప్రారంభం నుంచి ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. 30వ నిమిషంలో ఫాబియన్ రూయిజ్ గోల్ కొట్టి స్పెయిన్‌కు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. అయితే 41వ నిమిషంలో బెల్జియం ఫార్వర్డ్ చార్లెస్ డి కేటెలెరె హెడర్ ద్వారా గోల్ సాధించి స్కోరును 1-1తో సమం చేశాడు. ఈ టోర్నమెంట్‌లో స్పెయిన్ డిఫెన్స్‌ను ఛేదించి గోల్ కొట్టిన తొలి ఆటగాడిగా కేటెలెరె నిలిచాడు. దీంతో స్పెయిన్ గోల్‌కీపర్ ఉనై సిమోన్ వరుసగా 650 నిమిషాల పాటు గోల్ పడకుండా కాపాడుకుంటూ వస్తున్న ప్రపంచకప్ రికార్డుకు బ్రేక్ పడింది. ఇక, పోర్చుగల్‌తో ప్రిక్వార్టర్ ఫైనల్లో ఇంజూరీ టైమ్‌లో గోల్ కొట్టి జట్టును గెలిపించిన మికేల్ మెరినో మరోసారి స్పెయిన్ జట్టుకు హీరోగా నిలిచాడు. 86వ నిమిషంలో మైదానంలోకి వచ్చిన అతడు.. రెండు నిమిషాల్లోనే మ్యాజిక్ చేశాడు. పావ్ కుబార్సి కొట్టిన లాంగ్ షాట్‌ను బెల్జియం బ్యాకప్ కీపర్ లామెన్స్ నియంత్రించలేక చేజార్చగా, అక్కడే సిద్ధంగా ఉన్న మెరినో చాకచక్యంగా బంతిని నెట్‌లోకి పంపి జట్టును గెలిపించాడు. 2010లో ప్రపంచకప్ గెలిచిన తర్వాత స్పెయిన్ సెమీస్ చేరడం ఇదే తొలిసారి. మంగళవారం జరిగే సెమీఫైనల్లో గత సీజన్ రన్నరప్ ఫ్రాన్స్‌తో స్పెయిన్ తలపడనుంది.



## భారత్ సున్నా.. ఐదో టీ20లోనూ అయ్యర్‌సేన చిత్తు

### దంచికొట్టిన బట్లర్, బ్రూక్ 4-0తో ఇంగ్లండ్ క్లీన్‌స్వీప్

సౌతాంప్టన్: టీ20 వరల్డ్ చాంపియన్ భారత్‌కు మరో భంగపాటు. కొత్త కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో వరుసగా రెండో సిరీస్‌లోనూ జట్టుకు వైట్‌వాష్ తప్పలేదు. ఇంగ్లిష్ గడ్డపై చెత్తాటను కొనసాగించిన టీమిండియా శనివారం రాత్రి జరిగిన ఐదో, ఆఖరి టీ20లో 56 రన్స్ తేడాతో చిత్తుగా ఓడింది. జోస్ బట్లర్ (64 బంతుల్లో 12 ఫోర్లు, 8 సిక్సర్లతో 131) అద్భుత శతకానికి తోడు కెప్టెన్ హ్యారీ బ్రూక్ (45 బంతుల్లో 4 ఫోర్లు, 8 సిక్సర్లతో 95 నాటౌట్) విజృంభించడంతో ఆతిథ్య జట్టు సిరీస్‌ను 4-0తో సొంతం చేసుకుంది. ఇంగ్లండ్ ఇచ్చిన 258 పరుగుల ఛేదనలో భారత్ 201/8 స్కోరుకే పరిమితమై ఓడింది. ఇషాన్ కిషన్ (35 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్లతో 56), హైదరాబాదీ తిలక్ వర్మ (25 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 53) ఫిఫ్టీలు కొట్టినా జట్టుకు ఓటమి తప్పలేదు. వైభవ్ సూర్యవంశీ స్థానంలో తిరిగి జట్టులోకి వచ్చిన సంజూ శాంసన్ (27), కెప్టెన్ అయ్యర్ (28) పోరాడినా.. అభిషేక్ (3), శివమ్ దూబే (14), సూర్యాంశ్ షెడ్గే (7), అక్షర్ (3) చేతులెత్తేయడంతో జట్టుకు పరాభవం తప్పలేదు. సామ్ కరన్ మూడు వికెట్లతో దెబ్బకొట్టాడు. తొలుత బట్లర్, బ్రూక్ రెండో వికెట్‌కు 102 బంతుల్లోనే 233 రన్స్ జోడించడంతో ఇంగ్లండ్ 20 ఓవర్లలో 257/3 స్కోరు చేసింది. భారత బౌలర్లలో శివమ్ దూబే మాత్రమే రెండు వికెట్లతో రాణించాడు. బట్లర్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్, బ్రూక్‌కు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డులు దక్కాయి.




## అయ్యగారే నెంబర్ వన్.. బాక్సాఫీస్ రికార్డ్స్ బద్దలుకొట్టిన అఖిల్.. లెనిన్ కలెక్షన్స్ ఎంతంటే..

ఎట్టకేలకు అఖిల్ అక్కినేని బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. ఆయన నటించిన లెనిన్ సినిమా ఇప్పుడు బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వేట మొదలుపెట్టింది. పక్కామాస్ అవతారంలో అఖిల్ యాక్షన్, పర్ఫార్మెన్స్ చూసి అడియన్స్ ఫిదా అవుతున్నారు. తాజాగా లెనిన్ సినిమా ఫస్ట్ డే కలెక్షన్స్ ప్రకటించారు మేకర్స్. అక్కినేని అఖిల్ ప్రధాన పాత్రలో నటించిన లేటేస్ట్ మూవీ లెనిన్. డైరెక్టర్ మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో అఖిల్ సరసన భాగ్య శ్రీ బోర్సే కథానాయికగా నటించింది. శుక్రవారం జూలై 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ మూవీ ఉదయం నుంచే పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంది. ఈ క్రేజీ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ సినిమాను చూసేందుకు అడియన్స్ తెగ ఆసక్తి చూపిస్తున్నారు. ఇక మొదటి రోజే ఈ సినిమాకు ఊహించని స్థాయిలో కలెక్షన్స్ వచ్చాయి. తాజాగా ఈ మూవీ బాక్సాఫీస్ లెక్కలు అధికారికంగా ప్రకటించారు మేకర్స్. సినిమాకు వస్తున్న రెస్పాన్స్ గురించి చెబుతూ.. చిత్ర నిర్మాణ సంస్థ లెనిన్ మూవీ వరల్డ్ వైడ్ కలెక్షన్స్ అధికారిక పోస్టర్ రిలీజ్ చేసింది. లెనిన్ సినిమా మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.16.7 కోట్ల గ్రాస్ వసూళ్లు రాబట్టింది. అఖిల్ కెరీర్ లోనే ఎంట్రీ ఇచ్చి పదేళ్లు పూర్తైనా ఇప్పటివరకు సరైన హిట్టు పడలదనే వెలితిని ఈ సినిమా తుడిచేసింది.

## డిఫెరెంట్ అవుట్‌ఫిట్‌లో హీరోయిన్ నిషా అగర్వాల్





## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

**వినోద్, ప్రజా తీర్పు, మేడ్చల్ జిల్లా జులై 11:-**

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం జూలై--2026 కార్యక్రమంపై డా. ఆనంద్ గారు సంబంధిత అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు. కార్యక్రమం సమర్థవంతంగా అమలు కావడానికి ఆరోగ్య, విద్య మరియు మహిళా శిశు సంక్షేమ శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. జూలై 13, 2026న జాతీయ క్రిమి నిర్మూలన దినోత్సవం, జూలై 20, 2026న మాప్-అప్ డే నిర్వహించనున్నట్లు తెలిపారు. 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, యువతకు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు మరియు సమాజ స్థాయిలో అల్బెండజోల్ మాత్రలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. 1--2 సంవత్సరాల పిల్లలకు అర మాత్రను పొడి చేసి నీటితో ఇవ్వాలని, 2--3 సంవత్సరాల పిల్లలకు ఒక పూర్తి మాత్రను పొడి చేసి నీటితో ఇవ్వాలని వివరించారు. జిల్లాలోని ప్రతి అర్హత కలిగిన బాలబాలిక ఈ కార్యక్రమం ద్వారా ప్రయోజనం పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు పూరించడంలో ఓటర్లకు అవగాహన కల్పించడం బిఎల్ఓ ల బాధ్యత

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**(వినోద్, ప్రజా తీర్పు, మేడ్చల్ జిల్లా) జులై 11**



శనివారం ఘట్కేసర్ మండలంలోని ఎదులాబాద్ ఎన్ఎస్సీ నగర్ లో ఏర్పాటుచేసిన ఎన్యూమేరషన్స్ సెంటర్లలో నిర్వహిస్తున్న సర్ ప్రక్రియను కీసర ఆర్డీవో వెంకటరెడ్డి తో కలిసి అదనపు కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫారాల ప్రక్రియను వేగవంతం చేయాలని, స్వీకరించిన ఫారాలను వెంటవెంటనే డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. ఫారాలు పూరించడంలో ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత బి ఎల్ వో లదేనని స్పష్టం చేశారు. ఓటర్ల సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలను పూరించడంలో బి ఎల్ వో లు ఓటర్లకు సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ ఎమ్మార్వో చంద్రశేఖర్, ఏఈఆర్వోలు, బి ఎల్ వో లు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ జి కే, కాలనీ లో జనగామ ఎమ్మెల్యే పల్లా రజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు


- పేద ప్రజలకు సేవలు అందిస్తూ సేవాదాతగా గుర్తింపు పొందిన పల్లా రాజేశ్వర్ రెడ్డి : కొమ్ముల ప్రశాంత్

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) జూలై, 11:**

మేడ్చల్ జిల్లా జిహెచ్ఎంసి ఉప్పల్ జోన్ ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని పోచారం 8వ డివిజన్‌లో జనగామ ఎమ్మెల్యే, నీలిమా హాస్పిటల్ అధినేత పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను పోచారం డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షులు కొమ్ముల ప్రశాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పేద ప్రజలకు సేవలందిస్తూ సేవాదాతగా గుర్తింపు పొందిన పల్లా రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతాభావంతో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చక్రపాణి శ్రీనివాస్, చందర్, యూత్ వింగ్ నాయకులు రవీందర్, మల్లికార్జున్, పవన్, సతీష్, మహేందర్, అఖిల్‌తో పాటు కాలనీవాసులు, యువకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజాసేవలో ముందుండే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇంకెంతో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నయా క్వీన్ నొస్కోవా

### లిండాదే వింబుల్డన్ ట్రోఫీ.. ఫైనల్లో ముకోవాపై గెలుపు



లండన్: మహిళల టెన్నిస్ కొత్త ధ్రువతార ఉదయించింది. వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ చాంపియన్‌షిప్‌లో సరికొత్త విజేత వచ్చింది. చెక్ రిపబ్లిక్‌కు చెందిన 21 ఏండ్ల టెన్నిస్ స్టార్ లిండా నొస్కోవా గ్రాస్ కోర్ట్ చాంపియన్‌గా అవతరించింది. ఆల్ ఇంగ్లండ్ క్లబ్‌లో శనివారం రాత్రి హోరాహోరీగా జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో తొమ్మిదో సీడ్ నొస్కోవా 6-2, 5-7, 6-3 తేడాతో తన దేశానికే చెందిన కరోలినా ముకోవాపై అద్భుత విజయం సాధించి కెరీర్‌లో తొలి గ్రాండ్‌స్లామ్‌ను కైవసం చేసుకుంది. మార్కెటా వొండ్రూసోవా (2023), బార్బోరా క్రెజికోవా (2024) తర్వాత గత నాలుగేళ్లలో వింబుల్డన్ గెలిచిన మూడో చెక్ రిపబ్లిక్ ప్లేయర్‌గా నొస్కోవా నిలిచింది. అలాగే పెట్రా క్విటోవా తర్వాత ఈ టైటిల్ గెలిచిన పిన్న వయస్కురాలిగానూ రికార్డు సృష్టించింది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, RNI Reg no. APTEL/2001/5268 printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020